
# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 30, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు



# మోగిన ఎన్నికల.. నగారా!

## రెండు విడతల్లో ఎంపిటిసీ, జడ్పీటిసీ ఎన్నికలు

- మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు
- అక్టోబర్ 23,27న ఎంపిటిసీ, జడ్పీటిసీ ఎన్నికలు
- అక్టోబర్ 31, నవంబర్ 4,8 తేదిల్లో పంచాయతీ ఎన్నికలు
- పోలింగ్ రోజునే పంచాయతీ ఎన్నికల పలితాలు
- నవంబర్ 11న ఎంపిటిసీ, జడ్పీటిసీ ఎన్నికల పలితాలు
- రాజన్న సిరిసిల్ల జిల్లాలో పల్లెల్లో మొదలైన రాజకీయ సందడి
- ఎన్నికలు జరుగుతాయా...? లేదా అన్న అనుమానాలు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎన్నికలకు ముహుర్తం ఖరారు అయింది. ఎన్నికల కమిషన్ ఎన్నికలకు సంబందించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలు మొత్తం ఐదు విడుదతల్లో జరుగనున్నాయి. మొదటగా ఎంపిటిసీ, జడ్పీటిసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎంపిటిసీ, జడ్పీటిసీ ఎన్నికలు రెండు దశల్లో అక్టోబర్ 23, 27న జరుగనున్నాయి. అలాగే గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో అక్టోబర్ 31, నవంబర్ 4,8 తేదిల్లో నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. పంచాయతీ ఎన్నికలు జరిగిన మధ్యాహ్నం తరువాత ఎన్నికల పలితాలు ప్రకటించనున్నారు. ఎంపిటిసీ, జడ్పీటిసీ ఎన్నికల పలితాలు మాత్రం నవంబర్ 11న పలితాలు ప్రకటించనున్నారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించడంతో గ్రామాల్లో రాజకీయ సందడి మొదలైంది. స్థానిక సంస్థలు ఎంపిటిసీ, జడ్పీటిసీ, పంచాయితీ ఎన్నికలకు నోటిఫికేషన్ రావడంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాజకీయ సందడి మొదలైంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉంది.

ఈ నెల రెండున గ్రామ పంచాయతీల తుది ఓటరు జాబితా గ్రామ యూనిట్, వార్డుల వారిగా ప్రకటించారు. అలాగే జిల్లాలోని ఎంపిటిసీ, జడ్పీటిసీ స్థానాలకు సంబందించిన తుది ఓటరు జాబితాను కూడ ప్రకటించారు. జిల్లాలో మొత్తం మూడు లక్షల 53 వేల మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలో గ్రామ పంచాయతీ, పరిషత్ ఎన్నికలకు సంబందించిన ప్రధాన ఓటరు జాబితాలతో పాటు పోలింగ్ కేంద్రాలు, ఇతర సామాగ్రిని అధికారులు సిద్దం చేసి ఉంచారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడగానే నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.



2 లో..




2 లో..

# సివిల్ వివాదాల్లో.. మెట్‌పల్లి ఎస్సై!

- ఇంజెక్షన్ ఆర్డర్ ఉన్నా.. కేసు నమోదు
- హైకోర్టు లో క్వాష్ రిట్ పిటిషన్ దాఖలు
- సీఎం పేషీకి ఎస్.ఐ పై పిర్యాదు
- సివిల్ వివాదంపై ఎస్పీకి ఫోన్
- మంత్రి సీతక్క ఎస్పీకి ఫోన్



నాపై అక్రమంగా కేసు నమోదు చేశారు : కాంగ్రెస్ నాయకులు, మెట్‌పల్లి సింగిల్ విండో చైర్మన్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డి

ప్రభాతవార్త, మెట్‌పల్లి టౌన్

సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోరాదని కోర్టులు, పోలీసు ఉన్నతాది కారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ అక్కడక్కడ కొంతమంది పోలీసులు సివిల్ వివాదాల్లో తల దూర్చి కేసులు నమోదు చేస్తున్నారు. మెట్ పల్లి పట్టణంలోని వెంకటరావుపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రస్తుత సింగిల్ విండో



2 లో..

# ఘనంగా సద్దుల బతుకమ్మ

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామాలలో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను ప్రజలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రంగురంగుల పూలను కోసుకొచ్చి బతుకమ్మను పేర్చి ఇంట్లో గౌరీమాతను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా ఉయ్యాలలు ఊగుతూ, నృత్యాలు చేస్తూ భాజా భజంత్రీలు నడుమ కోలాటాలు, భజనలు చేస్తూ బతుకమ్మ లను బతుకమ్మ ప్రాంగణాలకు చేర్చారు. మహిళలంతా ఒక్కచోట చేరి ఉయ్యాలలు ఊగుతున్న దృశ్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## మోగిన ఎన్నికల.. నగారా

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలో 12 జడ్పీటిసీ స్థానాలు, 123 ఎంపిటిసీ స్థానాలు ఉన్నాయి. 260 గ్రామ పంచాయతీలు, 2268 వార్డు సభ్యుల స్థానాలు ఉండగా వీటి పరిధిలో జిల్లా గ్రామీణ ఓటర్లు 3 లక్షల 53 వేల 351 మంది ఉన్నారు. ఈ జాబితాలో పురుషలు కంటే మహిళలు అధికంగా ఉన్నారు. గ్రామ పంచాయతీల్లో గత ఏడాది జనవరి 31తో పాలకవర్గాల గడువు ముగియగా ప్రత్యేక అధికారుల పాలన ఇప్పటి వరకు కొనసాగింది. సుమారు 18 నెలలకు పైగా ప్రత్యేక అధికారుల పాలనలో అభివృద్ధి కుంటుపడింది. అలాగే జిల్లా పరిషత్, మండల పరిషత్ పాలకవర్గాల గడువు జూలై 3న ముగిసింది. ఇప్పటికే జిల్లా యంత్రాంగం పోలింగ్‌కు అవసరమయ్యే బ్యాలెట్ బాక్స్‌లు, పోలింగ్ కేంద్రాలు ఎన్నికల నిర్వహణక కావాల్సిన అన్ని ఏర్పాట్లను చేసింది. జిల్లాలో 260 పంచాయితీలు, 2268 వార్డు సభ్యులుండగా 1734 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయితీల ఎన్నికలకు 200 మంది ఓటర్లు ఉన్నవరకు 1734 పోలింగ్ కేంద్రాలు, 400 ఓటర్ల వరకు 468 పోలింగ్ కేంద్రాలు, 650 మంది ఓటర్ల వరకు 76 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం పూర్తి ఏర్పాట్లను చేసింది. ఎన్నికల నోటిపికేషన్ విడుదల కావడంతో గ్రామాల్లో రాజకీయ వాతవరణం వేడేక్కింది. పోటీ చేయాలను కుంటున్న అభ్యర్థులు అంచనాల్లో మునిగిపోయారు. విజయదశమి పండుగ ఉండడంతో గ్రామాల్లో కూడ ఎన్నికల వాతవరణం సందడి చేయనుంది. 42 శాతం బీసీ రిజర్వేషన్‌లపై రాష్ట్ర ప్రభుత్వం జిఒ జారీ చేయడంతో ఎన్నికలు జరుగుతాయా...? లేదా అనుమానాలు కూడ ఉన్నాయి. రిజర్వేషన్‌ల అంశం హైకోర్టు పరిధిలో ఉండడంతో అక్టోబర్ 8న విచారణ ఉండడంతో ఇంకా సందిగ్ధం నెలకొని ఉంది. ఎన్నికలకు బ్రేక్ పడుతుందని ప్రచారం జరుగుతుండడంతో ఎలా ముందుకెళ్లాలనే అలోచనలో ఆశావహులు ఉన్నారు. ఈసారి దసరా పండుగ ఎన్నికలకు ముందు వస్తుండడంతో పోటీ చేయలను కుంటున్న అభ్యర్థులకు మాత్రం ఇబ్బందిగానే ఉండనుంది. అభ్యర్థులు పండుగకు మద్యం కోసం ఖర్చు చేయాల్సిన పరిస్థితి కనిపిస్తుంది. జిల్లా పరిదిలో బోయినపల్లి, చందుర్తి, ఇల్లంతకుంట, గంభీరావుపేట, కోనరావుపేట, ముస్తాబాద్, రుద్రంగి, తంగళపల్లి, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, వేములవాడ, వేములవాడ రూరల్ జడ్పీటిసీ స్థానాలున్నాయి. రిజర్వేషన్‌ల వివరాలు భయటకు తెలియడంతో తమకు అనుకూలంగా ఉన్న నాయకులు ఉత్సాహంగా ఉండగా వ్యతిరేకంగా ఉన్న నాయకులు తమ అధి నాయకుల వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో గ్రామాల్లో మాత్రం సందడి నెలకొంది.

## గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నకిరేకంటి

*రాముురామన్నపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవా*



గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామన్నపేట పట్టణానికి చెందిన నకిరేకంటి రాము ఏకగ్రీవంగా ఎన్నిక య్యాడు. ఇటీవల భువనగిరిలో జరిగిన జిల్లా మహాసభలో ఈ ఎన్నిక జరిగినట్లు, తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకత్వం పాలడుగు భాస్కర్, పైళ్ల గణపతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం రాము విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సమస్యల పరిష్కారం కోసం సి.ఐ.టియు ఆధ్వర్యంలో చేసే పోరాటాల్లో కార్మికులందరినీ మమేకం చేసి ఉద్యమిస్తామని, గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి కార్మికుల సమస్యల కోసం ప్రభుత్వ యంత్రాంగం కృషి చేయాలని కోరాడు.

## సివిల్ వివాదాల్లో మెట్‌పల్లి ఎస్.ఐ.!

(మొదటి పేజీ తరువాయి..)

చైర్మన్ కొమిరెడ్డి తిరుపతి రెడ్డి పై మెట్ పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. భూ వివాదం ఉందని అట్టి భూమిపై మెట్ పల్లి కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ కూడా ఉందని సంబంధిత కాపీని ఎస్సై కి చూయించినా.... గాని పలు సెక్షన్ల కింద మెట్ పల్లి ఎస్ ఐ కేసు నమోదు చేశారు. బాధితుడు కొమిరెడ్డి తిరుపతిరెడ్డి కథనం ప్రకారం... వెంకట్రావు పేట శివారు లోని సర్వే నెంబర్ 163 లో న్యామతాబాద్ ఈశ్వర్ అనే వ్యక్తికి జాతీయ రహదారికి ఆనుకొని 8 గుంటల భూమి ఉన్నది. అందులో నుండి కొమిరెడ్డి తిరుపతిరెడ్డికి 4 గుంటల భూమిని తహసిల్దార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెంబర్. 1413/2023 రిజిస్ట్రేషన్ చేసి విక్రయించాడు. కొమిరెడ్డి తిరుపతిరెడ్డి కి హద్దులు చూయించి అమ్మిన భూమిని న్యామతాబాద్ ఈశ్వర్ ఇతరులకు విక్రయించడానికి ప్రయత్నిస్తున్నారని తెలుసుకొని అతనిపై ఇంజక్షన్ దావా మెట్ పల్లి కోర్టులో వేసినట్లు బాధితుడు " ప్రభాత వార్త "తో తెలిపారు. తేదీ: .18.08.2025 రోజున ఈశ్వర్ కు కోర్టు ద్వారా సమన్లు కూడా అందజేశారు. మెట్ పల్లి కోర్టు విక్రయపు నిషేధపు ఉత్తర్వులు జారీ చేసింది. ఇంత జరిగినా కానీ కోర్టు ఉత్తర్వులను పక్కనపెట్టి ఈశ్వర్ మెట్పల్లి పోలీసులను సంప్రదించాడు తన స్థలాన్ని కొమిరెడ్డి తిరుపతి ఆక్రమించాడని తన పలుకుబడితో తక్షణమే విచారణ జరిపించాలని రాజకీయ నాయకుల సహాయంతో పోలీసులపై ఒత్తిడి పెంచాడు. ఈనెల 24న మెట్ పల్లి ఎస్సై కొమిరెడ్డి తిరుపతిరెడ్డిని విచారణ పేరుతో సుమారు నాలుగు గంటలు పోలీస్ స్టేషన్లో కూర్చోబెట్టాడు తిరిగి మరుసటి రోజు 25న పగలు మూడు గంటలకు పోలీస్ స్టేషన్కు రప్పించుకున్న ఎస్సై నీవే స్థలం ఆక్రమించామని ఇంకొకసారి ఆ స్థలంలో కనిపిస్తే నీపై ట్రేస్ పాస్ కేసు నమోదు చేస్తానని బెదిరించి రాత్రి 9 గంటలకు స్టేషన్ నుంచి ఇంటికి పంపించేశాడు. ఈ సంఘటనను అవమానంగా భావించి ఈ నెల 26 న తెలంగాణ హైకోర్టులో మెట్పల్లి పోలీసులపై రిట్ పిటిషన్ దాఖలు చేశారు. అదే రోజు తమకు ఫిర్యాదు అందిందని మెట్పల్లి పోలీసులు రాత్రి 9 గంటలకు కొమిరెడ్డి తిరుపతిరెడ్డి పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.కాగా ఇట్టి కేసుపై ఈ నెల 29 న హైకోర్టులో క్వాష్ పిటిషన్ కూడా దాఖలు చేశారు. కేసు నమోదు పై కొమిరెడ్డి తిరుపతిరెడ్డి తన అల్లుడైన ఎన్ ఎస్ యూ ఐ స్టేట్ కోఆర్డినేటర్ కోట దుర్గారాజ్ సహకారంతో సీఎం పేషీలో ఫిర్యాదు చేశారు. అలాగే మంత్రి సీతక్కతో జరిగిన అన్యాయాన్ని వివరించడంతో... మంత్రి సీతక్క వెంటనే జగిత్యాల ఎస్పీకి ఫోన్ ద్వారా కోర్టు లో భూ వివాదం ఉన్నా గాని, మెట్పల్లి ఎస్సై కేసు నమోదు చేయడం పై విచారణ జరిపించాలని కోరారు. ఏది ఏమైనపట్టికి భూవివాదాలలో పోలీసులు జోక్యం చేసుకొని కేసులు నమోదు చేయడం సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతోంది.

**నాపై అక్రమంగా కేసు నమోదు చేశారు : కాంగ్రెస్ నాయకులు, మెట్ పల్లి సింగిల్ విండో చైర్మన్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డి**



తనకు అమ్మిన భూమిపై ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నదని ఆర్డర్ కాపీని మెట్టు పల్లి ఎస్ఐకి చూయించిన గాని కేసు నమోదు చేసినట్లు బాధితుడు సింగిల్ విండో చైర్మన్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డి" ప్రభాత వార్త "తో వివరించారు. తన అల్లుడు ఎన్ ఎస్ యు ఐ స్టేట్ కోఆర్డినేటర్ కోట దుర్గారాజ్ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలాగే రాష్ట్ర డిజిపి కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## వీధిలైట్లు పంపిణీ చేసిన: మాజీ ఎంపిటిసి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి

*బొమ్మలరామారం సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని హాజీపూర్ గ్రామంలో 20 వీధి లైట్లను స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం చేతుల మీదుగా గ్రామపంచాయతీ కార్యదర్శి హనుమాన్ కు స్వామి వివేకానంద ఫౌండేషన్ మాజీ ఎంపీటీసీ యాదాద్రి భువనగిరి జిల్లా కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు అనంతరం మాట్లాడుతూ గ్రామంలో స్థానిక నాయకులు లేక గత రెండు సంవత్సరాలుగా వీధిలైట్లలో లైట్లు లేక ప్రజల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని దసరా పండుగ సందర్భంగా వీధి దీపాలు లేక గ్రామం చీకట్ల అమ్మకు పోతుందని ఉద్దేశంతో వీధిలైట్లను ఇచ్చానని ఆయన అన్నారు.రానున్న రోజుల్లో కూడా గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు...

## అభినవ యూత్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం భూదాన్

*పోచంపల్లి,సెప్టెంబర్ 29, ప్రభాతవార్త*

:మున్సిపల్ కేంద్రంలోని అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సరస్వతీమాత అవతరించినవంటి



మూల నక్షత్రాన్ని పురస్కరించుకొని, విద్యా సరస్వతి అనుగ్రహ కటాక్ష కార్యక్రమము మద్దెలమ్మ దేవాలయంలో యువజన సంఘం అధ్యక్షులు జోగు రవీందర్ ఆధ్వర్యంలో పుస్తక పంపిణీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూరపల్లి రాము, రచ్చ రమేష్, వేముల నరేష్, మహేశ్వరం ప్రసాద్, బిజ్జ బాలకృష్ణ, వర్కాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంతో నీటి వృధా..!

**రింగ్ బండకు గండి..**

**వృధాగా పోతున్న చెరువు నీరు**

**అధికారులు,కాంట్రాక్టర్ నిర్లక్ష్యమేనని రైతుల ఆవేదన**





**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**

ఇరిగేషన్ అధికారులు,కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా రింగ్ బండకు గండి పడి మండలంలోని ఆత్మకూర్ పెద్ద చెరువు మత్తడి నుండి గత 10రోజులుగా నీరు వృధాగా పోతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు.వివరాల్లోకి వెళితే.. మెటుపల్లి మండలంలోని ఆత్మకూర్ పెద్ద చెరువు మత్తడి శిథిలావస్థకు చేరుకోగా..ప్రభుత్వం మత్తడి నిర్మాణానికి రూ.27 లక్షలు మంజూరు చేయడం జరిగింది. కానీ..అన్ని ఉన్నా అల్లుని నోట్లో శని అన్న చందంగా మారింది మత్తడి నిర్మాణ పనులు.టెండర్ ప్రక్రియ పూర్తయి 0805 2025న ఓ కాంట్రాక్టర్ పేరట అగ్రిమెంట్ కూడా పూర్తి అయింది,అలాగె 07112.025న అగ్రిమెంట్ కాలపరిమితి కూడా ముగుస్తుంది. అధికారులు,కాంట్రాక్టర్ నిరక్ష ్యం కారణంగా పనులు ప్రారంభించడం ఆలస్యం అయిందని, దీంతో మత్తడి నిర్మాణ ప్రదేశంలో చెరువు నీరు మత్తడి నుండి వెళ్లకుండా, తూతూ మంత్రంగా మట్టితో మత్తడి ముందు భాగంలో రింగ్ బండ పోయించారు.ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులో నీటి ప్రవాహం రావడంతో..నాసిరకం రింగ్ బండ మట్టి కొట్టుకుపోయి, గండి పడి నీరు,చెరువులో చేపలు సైతం వృధాగా పోతున్నాయి.చెరువు నీరు గత పది రోజులుగా వృధాగా పోతున్నా..పట్టించుకునే నాధుడు కరువయ్యాడు.ఏది ఏమైనా మే 2025లో మత్తడి నిర్మాణ పనుల ప్రారంభానికి అగ్రిమెంట్ జరిగినా..పనులు చేపట్టకపో వడంతో.. ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఆంతర్యం ఏమిటోనని పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ఇకనైనా ఇరిగేషన్ అధికారులు వెంటనే మేలుకొని రింగ్ బండ గండి పూడ్చి,మత్తడి నుండి నీటి వృధాను అరికట్టాలని,లేదంటే వేసవిలో చెరువు ఆయకట్టు రైతులు నీటి ఎద్దడి వల్ల తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని రైతులు,గంగపుత్రులు కోరుతున్నారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు

*బీబీనగర్, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ 9 వ వార్షికోత్సవం( హారిక స్కూల్ లైన్) శరన్నవరాత్రులు ఉత్సవాల్లో కొలువుదీరిన అమ్మవారికి మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, సహకార సమితి డైరెక్టర్ సత్తయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ వార్డు సభ్యులు,మంగ లింగేష్, రోడ్ల శ్రీనివాస్,పొట్ట అంజి,నెల్లుట్ల శ్రీశైలం,పట్టణ ప్రముఖులు, పంజాల లాలయ్య,సోమ ముత్యాలు, నెల్లుట్ల సుధాకర్, బసవరాజు, అంజిరెడ్డి,పంజాల శ్రీనివాస్ గౌడ్, ఎండి మోయిన్,ఉప్పలంచి శ్రీకాంత్, పంజాల సదానందం గౌడ్,ఓవల్దాస్ మహేష్, మహేష్, గౌతమ్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో దసరా పండగ సెలవును అక్టోబర్3కు మార్చాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణిలో దసరా పండగ సెలవును అక్టోబర్ 3కు మార్చాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీ 1 బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సహాయ కార్యదర్శి రంగు శ్రీను డిమాండ్ చేశారు. సింగరేణిలో దసరా పండుగ సెలవును అక్టోబర్ 2కు బదులుగా 3కు మార్చాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ఆధ్వర్యంలో గనులు, డిపార్ట్మెంట్స్, ఓసిపి 5లలో అధికారులకు నాయకులు సోమవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే దసరా పండుగ, జాతిపిత మహాత్ముడైన గాంధీ జయంతి అక్టోబర్ 2న రావడం దసరా పండుగను అత్యంత వైభవంగా సింగరేణి ఉద్యోగులు జరుపుకునేందుకు ఇబ్బందిగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దమల్ల రాజు, సిర్ర మల్లికార్జున్, బోగ సతీష్ బాబు, గండి ప్రసాద్, మానాల శ్రీనివాస్, పొన్నాల



వెంకటయ్య, కారంపూరి వెంకన్న, అజీం పాషా, ఎరవెల్లి రాజయ్య, గుర్రం ప్రభుదాస్, చంద తిరుపతి, నాయిని శంకర్, గొడిశల నరేశ్, ఎం.చక్రపాణి, చెప్యాల భాస్కర్, బలుసు రవి, దొంత సాయన్న, బండి మల్లేష్ బి.సమ్మయ్య, దాసరి శ్రీనివాస్, బొల్లి శ్రీనివాస్, ఆర్ వెంకట స్వామి, ఎం.సత్యనారాయణ, దాసరి అనిల్, వేముల అశోక్, సంతోష్, బి.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# మానాలలో ఘనంగా సద్దుల బతుకమ్మ

-బతుకమ్మ వేడుకల్లో హాజరై
ఆడి పాడిన అదనపు ఎస్పీ శేషాద్రినిరెడ్డి

రుద్రంగి ప్రభాత వార్త:

తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు చిహ్నంగా మహిళలు కొలిచే సద్దుల బతుకమ్మ పండుగను రుద్రంగి మండలం మానాగ్రామంలో సోమవారం మహిళలు కన్నుల పండుగలా జరుపుకున్నారు. మహిళలు తంగేడు,గునుగ, పట్టకుచ్చు, తీరొక్క పూలతో అందంగా పేర్చిన మధ్యలో గౌరమ్మను ఉంచిన బతుకమ్మలను గ్రామంలోని ప్రధాన కూడళ్లల్లో ఉంచి బతుకమ్మ, కోలాటాలు ఆడారు. గ్రామంలోని అన్ని బతుకమ్మలను మహిళలు నందిచౌక్, గ్రామపంచాయతీ ఆవరణలో వుంచి ఆడిపాడగా అదీ చూపరులను ఆకట్టుకుంది. అనంతరం మహిళలు బతుకమ్మలతో సామూహికంగా తరలివెళ్ళిగ్రామశివారులోని తాతమ్మ, కోమటి కుంటలో పోయిరా గౌరమ్మ.. పోయిరా.. అంటు పాడుతూ నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు సత్తిపిండిని ఒకరికిఒకరు అందించుకొని బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదనపు ఎస్పీ శేషాద్రినిరెడ్డి, మాజీ సర్పంచ్ అల్లూరి మానస మహిళలతో బతుకమ్మ వేడుకలుజరుపుకున్నారు. బతుకమ్మ వేడుకల సందర్భంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలో రంగు రంగులతో





విద్యుత్ దీపాలు అలంకరించారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఏలేటి చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ అల్లూరి మానస, మాజీ కమ్మర్పల్లి వైస్ఎంపీపీబాదనవేణి రాజారాం, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు, నాయకులు, గ్రామ ప్రజలతో పాటు మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జి వందనకు ఘన సన్మానం

చందుర్తి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:



నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీ దుర్గా భవాని మండపంలో కృష్ణాజిల్లా నందిగామ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గడ్డం వందన ను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఘనంగా సత్కరించారు. బతుకమ్మ ఉత్సవాలకు స్వగ్రామానికి విచ్చేసిన వందనకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కట్కం చంద్రయ్య, చందుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్.మాజీ ఎంపీటీసీ మస్కు పద్మ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం పద్మ తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ కట్కం మల్లేశం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగు లచ్చిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గడ్డం తిరుపతి రెడ్డి, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గంప ప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బండపల్లిలో ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలు

చందుర్తి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శత జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంబాల శ్రీకాంత్ . కటకం చంద్రయ్య. తిరుపతి స్వయం సేవకులు పాల్గొన్నారు.

## శానిటేషన్ డ్రైవ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా రామగుండం నగర పాలక




సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖని బస్ స్టాండ్ ప్రక్కన ఉన్న గ్రనైట్ షెల్టర్ ముందు సోమవారం శానిటేషన్ డ్రైవ్ చేపట్టారు. పిచ్చి మొక్కలు తొలగించి, శుభ్రం చేసి, బ్లీచింగ్ చల్లారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్, ఎకో వారియర్స్ ప్రతినిధి కరుణాకర్, మెప్మా సిఓ ప్రియదర్శిని, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఎ ఎస్ ఐ మహమ్మద్ అబ్దుల్లా ఖాన్‌కి ఆత్మీయ వీడ్కోలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**పోలీస్ శాఖలో 41 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ఎ ఎస్ ఐ మహమ్మద్ అబ్దుల్లా ఖాన్ గారికి ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. సుమారు 41 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఏ.ఎస్.ఐ గారి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అన్నారు. పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు.అనంతరం పదవి విరమణ పొందిన ఏఎస్ఐమహమ్మద్ అబ్దుల్లా ఖాన్ గారి ని పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలోన ఎస్ బి డిఎస్పి వెంకట రమణ, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, ఆర్.ఐ కిరణ్ కుమార్ , ఎస్సైలు సతీష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.







## భూ సమస్యల పరిష్కారానికి నిబంధనల ప్రకారం చర్యలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రెవెన్యూ శాఖపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల అర్హత ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , తహశీల్దార్‌లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 8లోగా రిపోర్ట్ చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలోని యూనివర్సిటీ పిజి కళాశాలలో సిపిగెట్ ద్వారా పీజీ కళాశాలలో అడ్మిషన్‌కై కేటాయించబడిన విద్యార్థులు అక్టోబర్ 8లోపు సంబంధిత సర్టిఫికెట్లతో కళాశాలలో రిపోర్ట్ చేయాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇ.మనోహర్ తెలిపారు. అంతేకాకుండా ఐసెట్ 2025 ద్వారా ఎంబిఎ, ఎంసిఎ అడ్మిషన్ పొందాలనుకొనే విద్యార్థులు వచ్చే నెల అక్టోబర్ 5న స్లాట్ బుక్ చేసుకొని 6, 7వ తేదీలలో వెబ్ ఆప్షన్స్ ఇవ్వాలని, వెబ్ ఆప్షన్స్‌లో ఎస్‌యుజికెఎస్ఎఫ్ ఫస్ట్ ఆప్షన్‌గా ఇవ్వాలని ప్రిన్సిపల్ సూచించారు. ఈ అవకాశాన్ని రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు.

## గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# రైల్వే స్టేషన్‌కు పార్కింగ్ స్థలం నిర్మించాలి

## కంకర లోడింగ్ను స్టేషన్ వెనుక భాగాలకు మార్చాలి



**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల డివిజన్ కేంద్రంలోని రైల్వే స్టేషన్లో అన్ని రకాల వాహనాలు నిలుపుటకు రవాణా సౌకర్యం కొరకు పార్కింగ్ ప్రాంగణం నిర్మించాలని ప్రభుత్వాలను రైల్వే అధికారులను కోరినట్టు సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు ప్రధాన కార్యదర్శి ఎం డి ముక్రం లు డిమాండ్ చేశారు. సోమవారం రోజున కోరుట్ల రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలను సిపిఐ బృందం పర్యటించిన వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని కోరుట్ల డివిజన్ కేంద్రంలో గల రైల్వే స్టేషన్లో అసౌకర్యంగా ఉన్న స్థితిగతులను అధ్యయనం చేసినట్టు తెలిపారు. 9 సంవత్సరాల క్రితం నిర్మితమైన ఈ రైల్వే స్టేషన్ కు గతంలో ఉన్న కల్లూరు రోడ్డు నుండి రైల్వే స్టేషన్ వరకు వెళ్లే ప్రయాణికులకు ఇతర వాహనాల రహదారిని మూసివేయబడిందన్నారు. ఆ రహదారి కాకుండా బాలిస్టు లోడింగ్ ట్రాక్ నిర్మాణం రైల్వే స్టేషన్ ముందు నుండి ట్రాక్ నిర్మాణం చేపట్టడం సరికాదన్నారు. ఆ ప్రాంతంలో నిల్వ ఉన్న కంకర కుప్పలను రైల్వే స్టేషన్ వెనుక భాగమునకు మార్చి బాల లాస్ట్ లోడింగ్ ట్రాక్ పనులను చేపట్టి ప్రయాణికుల సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ మధ్యకాలంలో బొంబాయి, హైదరాబాద్,తిరుపతి, వరంగల్, విజయవాడ నగరాలకు వెళ్లే రైళ్లను కోరుట్ల రైల్వే స్టేషన్లో స్టాప్ కల్పించాలని కోరారు. కోరుట్ల బస్సు స్టాప్ నుండి కల్లూరు రోడ్డు వెళ్లే రైల్వే రహదారి పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలన్నారు. బాలిస్టు లోడింగ్ ట్రాక్ నిర్మాణాన్ని వెంటనే రైల్వే స్టేషన్ వెనుక బాగా మునకు మార్చాలని మార్చాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కె సంజయ్ కుమార్ వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. దక్షిణ మధ్య రైల్వే, భారతీయ రైల్వే శాఖ అధికారులను ఇబ్బంది కలగకుండా కోరుట్ల ప్రజల పక్షాన వినతి పత్రం ద్వారా కోరుతున్నామని తెలిపారు.

## ఘనంగా ఆర్ఎస్ఎస్ శతజయంతి ఉత్సవాలు

కోరుట్ల, ప్రభాతవార్త :




కోరుట్లలోని ముత్యాలవాడ బస్తీలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో శత జయంతి, విజయ దశమి ఉత్సవాలను రామ్ నగర్ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లోకిని శ్రీనివాస్, వక్త గోల్కొండ నాగరాజు గారు మాట్లాడుతూ విజయదశమి యొక్క ప్రాముఖ్యాన్ని, శక్తి ఉపాసన ఎందుకు చేయాలో వివరించారు. ఆర్ఎస్ఎస్ ఏర్పాటుకు కారణం అయిన పరిస్థితులను వివరించారు "నాడు హిందువులలో ఐక్యత లోపించిన కారణంగా, శక్తి ఉపాసనను విస్మరించిన కారణంగా" విధర్మియులు అయిన తురకలు, డచ్, ఫ్రెంచ్, బ్రిటిష్, మొఘలుల దాడులకు గురి అయ్యామని దేశానికి, సంస్కృతికి సంపదకు నష్టం చెప్పలేనంత వాటిల్లిందని గుర్తు చేశారు. హిందువులలో ఐక్యత, ధైర్య సాహసాలు లోపించిన కారణంగానే ఇలా దాడులకు గురయ్యామని అది గుర్తించిన డా. కేశవ బలిరాం పంత్ హెడ్గేవార్ ఆర్ఎస్ఎస్ ను 1925లో విజయదశమి రోజున నాగపూర్ కేంద్రంగా కేవలం 5 రు బాలురతో ప్రారంభం చేశారని, ఆర్ఎస్ఎస్ ప్రారంభం చేయడం యొక్క ముఖ్య ఉద్దేశ్యం హిందూల మధ్య ఐక్యమత్యం పెంపొందించడం, సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడడం, వ్యక్తులలో సంస్కారాలను నింపి వ్యక్తి నిర్మాణం ద్వారా సమాజంలో పరివర్తన తీసుకురావడం కోసం శాఖ అనే కార్య పద్ధతిని ప్రవేశ పెట్టినట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విభాగ్ వ్యవస్థ ప్రముఖ్ వడ్లకొండ రాజగంగాధర్, నగర కార్యవహ గట్ల ప్రవీణ్, చిట్యాల శివ, నారవేణి వేణు, రొండి రవికుమార్, తనుగుల రాజశేఖర్, జంగం ప్రసాద్, సత్యనారాయణ, గాలి శేఖర్, రాచకొండ నరేష్, శ్రీనివాస్, రాజశేఖర్, రామక్రిష్ణ, నరేందర్, నటరాజ్, అరుణ్, సునీల్, ఆలయ కమిటీ, పుర ప్రముఖులు, స్వయం సేవకులు , మహిళలు పాల్గొన్నారు.

## త్రిశక్తి అమ్మ ఆలయంలో తులాభారాలు, అక్షరాభ్యాసాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :





తెలంగాణకే తలమానికంగా కోరుట్లలో కొలువు దీరిన త్రిశక్తి అమ్మవారి ఆలయంలో తులాభారాలు, సామూహిక అక్షరా భ్యాసాలు వైభవంగా నిర్వహించగా ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోరుట్ల పట్టణ గణేష్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి అమ్మ వారి ఆలయంలో సేవా సమితి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం తులాభారాలు, అక్షర అభ్యాసాలు అంగరంగవైభవంగా కొనసాగాయి. మొట్టమొదటగా జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని వేంపల్లి వెంకటరావు పేట ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరెక్టరైన రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన భోగ రాజశేఖర్ తేజస్విని దంపతుల కుమారుడు షహిష్ణవ్ తులాభారంతో మొదలై కోరిన కోర్కెలు తీర్చే భక్తులకు కొంగుబంగారమైన బెల్లంతో తులాభారాలు చేపట్టి అక్షర అభ్యాసాలు చేయించారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్, త్రిశక్తి అమ్మ వారి సేవా సమితి సభ్యులు కటుకం గంగారాం, పసులోటి వెంకటేశం, శంకర్, చింత కృష్ణ, చింత లక్ష్మీనారాయణ, గోపాల్, కటుకం రాజశేఖర్, కట్ట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి నిలువెత్తు రూపం బతుకమ్మ

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 29:** మండల కేంద్రంలో తీరొక్క పూలతో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఆటపాటలతో ఊరువాడ పులకరించింది. తెలంగాణ ఆడపడుచుల ప్రత్యేకతను ప్రతి బింబించే పండుగ బతుకమ్మ , ప్రకృతిని పూజిస్తూ ,సాంప్రదాయాలను కాపాడుతూ, ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలను పూజించే ఏకైక పండుగ బతుకమ్మ. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై రోజు కు ఒక్క తీరుతో బతుకమ్మ సంబరాలు జరుపుకొని చివరి రోజు 9వ రోజు సద్దుల బతుకమ్మ ను అత్యంత వైభవంగా జరుపు కోవడం ఆనవాయితీ అనంతరం మహిళలు స్థానిక జంపన్న వాగులో గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి పోయిరా బతుకమ్మ పోయిరావంటూ బతుకమ్మలను నిమజ్జనం చేశారు సద్దుల బతుకమ్మ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కోరుట్ల వార్త



## గరుడ, హంస వాహనాలపై ఊరేగిన శ్రీవారు

కోరుట్ల, ప్రభాతవార్త :





శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోనీ శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శ్రీవారు గరుడ వాహనం, స్థానిక ఆదర్శనగర్లోని అష్టలక్ష్మి దేవాలయంలో స్వామివారు హంస వాహనాలపై ఊరేగారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకార్చనలు చేపట్టారు. స్వామి వారు ఆయా వాహనాలపై పురవీధుల గుండా ఊరేగగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర ఆలయ అర్చకులు, బీర్నంది నరసింహాచారి, ఆలయ ఈవో విక్రం, ఆలయ చైర్మన్ ఎతిరాజం నరసయ్య, ధర్మకర్తలు శ్రీనివాస్, దివాకర్, గంగాధర్, రాములు, విజయ్, పద్మ, శ్రీ అష్టలక్ష్మి ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్, ఎలిశెట్టి భూమారెడ్డి, భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ అయ్యప్ప ఆలయంలో చండీ హోమం



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మ వారు కాలరాత్రి శాకాంబరీ అవతారం లో పూజలందుకుంది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు, చండీ హోమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాము శర్మ, ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ తో పాటు ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నాగుల పేట కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ లో చేరిక

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో నాగులపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన సింగిరెడ్డి రాజ గంగరెడ్డి , సింగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,సింగిరెడ్డి ఉపేందర్ రెడ్డి ,కుర్మ మల్లేష్,సింగిరెడ్డి జగన్ రెడ్డి ,గడ్డం స్వామి రెడ్డి ,గడ్డం రాంరెడ్డి ,బైరి నాగరాజు ,పాల దివాకర్ లు బిఆరెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఏకిన్ పూర్ పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సా రెడ్డి, మండల్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ కయ్యుమ్, గ్రామ అధ్యక్షులు బోదుకం సుధాకర్, నాయకులు చిట్టీరెడ్డి నారాయణ రెడ్డి,కాటి పెల్లి గంగారెడ్డి, జక్కుల మల్లేష్, కుంట రవి, చౌల మద్ది లక్ష్మణ్, జాల అంజయ్య,నాగరాజు, మహేశ్వర్ రెడ్డి,జీవన్ రెడ్డి, సాగర్ రెడ్డి పాల్గొన్నారు



# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**జూలపల్లి,ప్రభాతవార్త:**

జూలపల్లి మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచే మహిళలు తీరొక్క పూలతో ఇంటింటి పూలతో బతుకమ్మలను అలంకరించి, గ్రామ దేవతల వద్ద సమీకరించారు. ఆటపాటలు, కోలాటాలతో గ్రామాలు ఉత్సాహభరితంగా మారాయి. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి ఆత్మీయతను ప్రతిబింబించే విశిష్టమైన పండుగ అని స్థానిక మహిళలు కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు అందరూ కలిసి ఈ పండుగను జరుపుకోవడం ద్వారా కుటుంబ బంధాలు మరింత బలపడతాయని తెలిపారు. ఎక్కడైనా దేవుళ్లకు పూలు సమర్పిస్తాం కానీ పువ్వులనే దేవతగా పూజించే ఆచారం మాత్రం తెలంగాణలోనే ఉంది అని మహిళలు గర్వంగా చెపుతుంటారు. ఈ పండుగ మహిళల ఐక్యతకు, తెలంగాణ సాంప్రదాయ సంపదకు ప్రతీక అని అన్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ కలసి కట్టుగా బతుకమ్మ ఆడటం ఎంతో ఆనందదాయకమని, ఉత్సాహాన్ని పంచుకోవడం గర్వకారణమని అన్నారు. రంగురంగుల పూలతో తయారైన బతుకమ్మలను మధ్యలో ఉంచి చుట్టూ సంతోషంగా



ఆడిపాడిన మహిళలు బతుకమ్మ పాటలతో వాతావరణాన్ని మంత్ర ముగ్ధం చేశారు. సంప్రదాయ దుస్తులు ధరించి చిన్నారులు, యువతులు, పెద్దలు బతుకమ్మ చుట్టూ కోలాటాలు ఆడుతూ, చప్పట్లతో మోగిస్తూ సందడి చేశారు. ఆటపాటలు, నృత్యాలతో ప్రతి గ్రామం పండుగ శోభతో కళకళలాడింది. స్థానిక మహిళలు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి చారిత్రాత్మక చిహ్నామని, ప్రపంచవ్యాప్తంగా ఈ సంస్కృతి విస్తృతంగా ప్రాచుర్యం పొందుతోందని తెలిపారు.

## మంథని మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయ పండుగ సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని మంథని మండలంలోని అన్ని గ్రామాలలో సద్దుల బతుకమ్మ ను తంగేడు పువ్వులు టేకు పువ్వులు తీరొక్క పువ్వులు, ఆకులతో తయారు చేసిన బతుకమ్మలను తొలత పూజ గదిలో పెట్టీ దీపాలతో పూజ చేసారు. పెరుగు అన్నం, చింతపండు, పులిహోర, కొబ్బరి అన్నం, నువ్వుల అన్నం, నిమ్మకాయ అన్నం, అమ్మ వారికి సమర్పించిన అనంతరం బతకమ్మను పేర్చి మహిళలు ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. తదనంతరం ఉయ్యాల పాటలు, కోలాట నృత్యాలు, ఊరూవాడా ఆడిపాడిన ఆడపడుచులు, గంగమ్మ ఒడికి చేరిన గౌర రామ రామరామ ఉయ్యాలో రామనేసిరామ ఉయ్యాలో, ఇద్దరక్క చెల్లెండ్లు ఉయ్యాలో, ఒక్క ఊరికిచ్చిరి ఉయ్యాలో చిత్తూ చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మేమి పువ్వొప్పునే గౌరమ్మ తంగేడు పువ్వొప్పునే గౌరమ్మ అంటూ తీరొక్క పాటలతో ఊరూవాడా మార్మోగింది. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో పల్లెలో పండుగ వాతావరణం వెల్లివిరిసింది. బతుకమ్మను పేర్చి సాయంకాలం నూతన వస్త్రాలు ధరించి, గౌరమ్మకు మొక్కి చల్లంగా చూడాలని వేడుకున్నారు. ఆడబిడ్డలంతా లయబద్ధంగా అడుగులేస్తూ బతుకమ్మ పాటలు పాడారు. పొద్దుపోయే వరకు ఆడిపాడి సమీప జలాశయాల వద్ద బతకమ్మను నిమజ్జనం చేశారు. వెళ్లిరా, బతుకమ్మ మళ్లీ రావమ్మా అంటూ సాగనంపారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలోని తూచా తప్పకుండా పాటించాలి

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలోని తూచా తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్పిటిసి, గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. 2 విడతలలో స్థానిక సంస్థల, 2 విడుతలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలు లోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం 24 గంటలు, 48 గంటలు, 72 గంటల లోపు తీసుకోవాల్సిన చర్యలను చేపట్టే రిపోర్ట్ అందించాలని అన్నారు. బ్యాలెట్ బాక్స్ పోలింగ్ పర్సనల్ ట్రైనింగ్స్ సరిపోయేంత మెటీరియల్ అన్ని సరిగా చూసుకోవాలని తెలిపి ఉన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య, ఆర్డీవో పెద్దపల్లి గంగయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. సద్దుల బతుకమ్మ వేడుకలతో మారుమోగింది. సోమ వారం ఉదయాన్నే మహిళలు వారి వారి ఇండ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఉపవాస దీక్షతో తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం ఆయా ఏరి యాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఏర్పాటు చేసి బతుకమ్మ ఆట పాటలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాత్రి బతుకమ్మలను ఆయా చెరువుల్లో, కుంటల్లో నిమజ్జనం చేశారు. ఈ సారి యువతులు బతుకమ్మ వేడుకల్లో అధికంగా పాల్గొన్నారు. 48వ డివిజన్‌లో మజీ కార్పొరేటర్ పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా చేపట్టారు

## అడిషనల్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఈవో

**వేములవాడ, ప్రభాతవార్త:**

రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ గడ్డం నగేష్‌ను వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయం తరుపున స్వామి వారి ప్రసాదాన్ని అడిషనల్ కలెక్టర్‌కు ఈవో అందజేశారు. ఆలయ అర్చకులు అదనపు కలెక్టర్‌కు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గోశాల పర్యవేక్షకులు విజయ్, అకౌంట్స్ అడ్వైజర్ ఆగమరావు, అర్చక సిబ్బంది తదితరులున్నారు.

## నేటి నుంచి తనిఖీలు షురూ

అమల్లోకి ఎన్నికల కోడ్

అంతకు మించి ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా సీజ్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

తెలంగాణ పల్లెల్లో ఎన్నికల జాతర మొదలైంది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఐదు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్ల ప్రక్రియ అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచే ప్రారంభమవుతుంది. మొత్తం ఐదు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు చేపట్టనున్నారు. ఈ ప్రక్రియ నవంబర్ 11తో ముగుస్తుంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉండనుంది. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ఆంక్షలు ఉంటాయి. ఎన్నికల సందర్భంగా అక్రమ నగదు రవాణా అరికట్టేందుకు అధికారులు కఠిన నిబంధనలు అమలు చేస్తారు. నేటి నుంచి ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఒక సామాన్య వ్యక్తి రూ. 50 వేల వరకు మాత్రమే నగదు తీసుకెళ్లడానికి అనుమతి ఉంటుంది. ఎన్నికల కమిషన్ సూచించిన దానికంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా, సరైన పత్రాలు లేకపోతే ఆ నగదును అధికారులు సీజ్ చేస్తారు. ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే.. ఎన్నికల అధికారులు ఐటీ, జీఎస్టీ అధికారులకు సమాచారం అందించి ఆ డబ్బును కోర్టులో జమ చేస్తారు. తక్కువ మొత్తంలో దొరికిన డబ్బును రెవెన్యూ అధికారుల వద్ద జమ చేస్తారు. ప్రజాప్రతినిధులు, సాధారణ ప్రజలు ఎన్నికల నిబంధనలను పాటించాలని, అనవసర ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నగదుకు సంబంధించిన తగిన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

### సరైన ఆధారాలుంటేనే అనుమతి

అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు వంటి ముఖ్యమైన అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లేవారు తప్పనిసరిగా సరైన ఆధారాలు వెంట ఉంచుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ పత్రాలను చూపించగలిగితే.. జప్తు చేసిన డబ్బును తిరిగి ఇస్తారు. జప్తు చేసిన డబ్బును తిరిగి పొందేందుకు బ్యాంకు లావాదేవీల్లో నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం లేదా ఏటీఎం చీటి, వ్యాపార లావాదేవీల్లో వస్తువులు లేదా ధాన్యం విక్రయించిన డబ్బు అయితే దానికి సంబంధించిన బిల్లులు, ఆస్తి లావాదేవీల్లో భూమి విక్రయించిన సొమ్ము అయితే దానికి సంబంధించిన డాక్యుమెంట్లు, వ్యాపారం లేదా సేవల ద్వారా వచ్చిన డబ్బు అయితే లావాదేవీల పూర్తి వివరాలు సమర్పించాల్సి ఉంటుంది.

## బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ఎంపీపీని సస్పెండ్ చేసిన జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**




జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామానికి చెందిన పాలెపు రాజేంద్రప్రసాద్ బి ఆర్ ఎస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడుతు న్నందుకు పార్టీ నుంచి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సస్పెండ్ చేశారు. ఇక ముందు ఎవరైనా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేపడితే ఎంతటి వారినైనా కూడా ఉపేక్షించేది లేదని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు అయితే వచ్చే స్థానిక ఎన్నికల్లో టికెట్ అడగడానికి వెళ్ళినందుకు తనను దుర్భాషలాడి బయటకు పంపించారని రాజేంద్రప్రసాద్ అన్నారు.

## యువ ఛాలెంజ్ పురస్కారాన్ని అందుకున్న సాయిశ్రీ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

గోదావరిఖనికి చెందిన సంకల్ప యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రెటరీ కన్నివేని సాయి శ్రీ యువ ఛాలెంజ్ పురస్కారాన్ని అందుకున్నారు. నీపా అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ ఆమెను ఈ అవార్డుకు ఎంపిక చేసింది. భారతదేశంలోని యువతను సమాజ సేవకు ప్రోత్సహిస్తూ వారి సేవలను గుర్తించి ఎనిమిది వందల జిల్లాలలోని 1600 మంది యువతకు యువ ఛాలెంజ్ 2025 పురస్కారాన్ని అందజేశారు. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లా నుంచి కన్నవేని సాయిశ్రీకి ఎంపిక చేశారు. నీపా అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ సిల్వర్ జూబ్లీ 2025 ఉత్సవాల్లో భాగంగా ఈ పురస్కారాన్ని అందించారు. కాగా పురస్కారాన్ని అందుకున్న కన్నవేని సాయిశ్రీని పలువురు అభినందించారు.



# నియోజకవర్గంలో జడ్పీటీసీ,ఎంపీపీ స్థానాలు బిఆర్ఎస్ కైవసం

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



నియోజకవర్గంలో జెడ్పిటిసి, ఎంపీపీ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు.మెటుపల్లి పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో సోమవారం స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.. రానున్న స్థానిక ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు ప్రజల్లోకి వెళ్లి..కాంగ్రెస్ పార్టీ ప్రజలందరినీ మోసం చేసిన నేపథ్యంలో,ప్రతి ఒక్కరు ముఖ్యంగా మహిళలు కాంగ్రెస్ పార్టీని ఓడించి రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలపాలని పేర్కొన్నారు.కోరుట్ల నియోజకవర్గంలోని మండలాల్లో జడ్పీటీసీ,ఎంపీపీ స్థానాలు బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ ఐక్యంగా కష్టపడాలని..మీకోసం మేము ప్రతి రోజు కష్టపడి మిమ్మల్ని గెలిపించుకుంటామని అన్నారు.ఎన్నికల్లో దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కినాక ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి తీరును ప్రతి ఇంటికి వివరించాలని కార్యకర్తలకు తెలిపారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఓడించాలనే కసితో ఉన్నారని బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం తథ్యం అని,ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరాలంటే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి రేవంత్ రెడ్డికి బుద్ది చెప్తేనే హామీలు నెరేవేరుతాయని అన్నారు. ఈకార్యక్రమంలో మెటుపల్లి డివిజన్ స్థాయి బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో పండుగ జరగాలి

### ఎస్సై అనిల్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ కి స్థానిక పోలీస్ స్టేషన్ లో సోమవారం ఎస్సై అనిల్ అవగాహన కల్పించి హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు కూడా దసరా పండగని ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించినారు. గొడవలు వల్ల ప్రయోజనం ఏమీ ఉండదని కేసుల పాలు కావడం తప్ప మరి ఏమి ఉండదని సూచించారు. గ్రామాల్లో ఉన్న ప్రజలు క్షణిక ఆవేశానికి గురికాకుండా సమన్వయంతో ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని కోరారు.

## బతుకమ్మ పండుగకు తగిన ఏర్పాట్లు చేయాలి

### ఎంపీడీవో మహమ్మద్ సలీం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



బతుకమ్మ పండుగ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు సౌకర్యవంతంగా పండగ నిర్వహించుకోవడానికి గాను నిమజ్జన ప్రదేశాలలో తగిన ఏర్పాట్లు చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహమ్మద్ సలీం పంచాయతి కార్యదర్శులను ఆదేశించారు. ఈ సందర్భంగా మండలంలోని ఇబ్రహీంపట్నం వర్షకొండ గ్రామాలలో బతు కమ్మ పండుగ గాట్ల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామాలలో వెంటనే సరిపడా లైట్లతో సక్రమమైన శానిటేషన్ ఏర్పాట్లను చేయవలసిందిగా పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## అగ్రహారం జోడు ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ఈవో

వేములవాడ, ప్రభాతవార్త:



అగ్రహారం జోడు ఆంజనేయ స్వామి ఆలయాన్ని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు రమాదేవికి వేదోక్త ఆశీర్వచనం అందజేశారు. ఈవో వెంట దేవస్థానం పర్యవేక్షకులు విజయ్, అకౌంట్స్ అడ్వైజర్స్ ఆగమరావు తదితరులున్నారు.

## పరిశుభ్రతకు ప్రజలు కట్టుబడి ఉండాలి

### మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్ పల్లి,ప్రభాతవార్త:




పట్టణ పరిశుభ్రతకు ప్రజలు కట్టుబడి వుండాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. మున్సి పల్ ఆధ్వర్యంలో స్వచ్ఛో త్సవ్ స్వచ్ఛత హీసేవ 2025 సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్మి కులకు పట్టణంలో సోమవారం స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ,స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈసం దర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సంవత్సరంలో 100 గంటలు లేదా, వారంలో రెండు గంటలు పని చేస్తానని,మావీధులు చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటామని,పక్క వారికి కూడా తెలియజేస్తానని,నాదేశ పరిశుభ్రత మావంతు సహాయంగా దేశంలో ముందుకు తీసుకెళ్తూ సహాయపడతామని ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది వార్డులలో పనిచేసేటప్పుడు ప్రజలు చెత్త రోడ్లపై వేయకుండా స్వచ్ఛత పై అవగాహన కల్పించాలని, ప్రజలలో మార్పు వస్తేనే స్వచ్ఛతపై మెట్పల్లి మున్సిపాలిటీ అడుగు వేయబడుతుందని కమిషనర్ తెలిపారు.ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఎన్విరా న్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్,తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమం, సామాజిక అగ్రస్థానంలో ఉంచిన కాంగ్రెస్

### రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని కార్మిక కమిషనర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ, అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) సంయుక్తంగా రాష్ట్ర కనీస వేతనాల సవరణపై ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ అధ్యక్షత వహించగా, అదనపు కార్మిక కమిషనర్ గంగాధర్ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో నెదర్లాండ్స్ ప్రభుత్వం విదేశాంగ మంత్రిత్వ శాఖ సీనియర్ పాలసీ సలహాదారు చార్లెట్ బెర్నార్డ్, ఐఎల్ఓ డైరెక్టర్ మిచికో మియమోటో సమక్షంలో తెలంగాణలో జరుగుతున్న కనీస వేతనాల సవరణ ప్రక్రియపై విస్తృతంగా వివరించారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక సంక్షేమం, సామాజిక న్యాయాన్ని అగ్రస్థానంలో ఉంచిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐఎల్ఓ ప్రతినిధులు రంజిత్ ప్రకాష్, అనుప్ సత్పతి చర్చల్లో చురుకుగా పాల్గొన్నారు. సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మీలా జయదేవ్, ప్రొఫెసర్ రవి, ప్రొఫెసర్ వసంతి, ట్రేడ్ యూనియన్ నేత ఆర్‌డి.చంద్ర శేఖర్, బోర్డు కార్యదర్శి శ్యామ్ సుందర్ జాజు తదితరులు తమ అభిప్రాయాలు తెలియజేశారు.



# మెట్‌పల్లి వార్త

## సెంట్రింగ్ లేబర్ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణం లోని ఇంద్రనగర్‌కు చెందిన సెంట్రింగ్ లేబర్ కార్మికుడు పొట్ట లక్ష్మి నర్సయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యం పాలై చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. కాగా మెట్పల్లి సెంట్రింగ్ లేబర్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం బాధిత కుటుంబానికి అండగా నిల బడి 15 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమములో సెంట్రింగ్ లేబర్ గౌరవ అధ్యక్షులు గద్దల బాలురాజు,అధ్యక్షులు పొట్ట ప్రసాద్ , బెది గంసాయన్న,పొట్ట రాజేందర్, పొట్ట రవి,సోమిడి రాజ్ కుమార్,అక్కవతుల నరేష్, భూరం వెంకటేష్, మద్దె లక్పతి, మద్దేల నితిన్, సోమిడి ప్రసాద్, అరిసే రాజేష్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో దుర్గమ్మకు ఘనంగా విశేష పల అభిషేకం



మెట్‌పల్లి కల్చరల్,ప్రభాతవార్త:

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక వాసవి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పురోహితులు భాస్కర శర్మ, విదూమోళి శర్మ, బాలకృష్ణ శర్మ, ఆద్వర్యం లో సోమవారం నవరాత్రి ఉత్సవాలు ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు రాంబాబు ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఎనిమిదవ రోజు మూలా నక్షత్రం సందర్భం గా అమ్మవారిని సరస్వతి మాతా గా అలంకరించారు.అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పలు రకాల పండ్లతో అభిషేకం నిర్వహించారు అనంతరం పంచామృతాభిషేకం అష్టోత్తర శతనామావళి కలషా పూజ వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని అలంకరించారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులతో పూజలు నిర్వహించారు అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పెన్ను లు అందచేసారు.ఇట్టి కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి లక్ష్మీ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్

ప్రభాతవార్త-ఖమ్మం:

సస్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాల్సిందిగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత, వానాకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్ని కల కమిషన్ ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసినందున ప్రతి శాఖ ఎన్నికల కమీషన్ ఆధ్వర్యంలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో మండల ప్రత్యేక అధికారులు కీలక పాత్ర పోషించాలని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను కఠినంగా అమలు

# అత్యధిక స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల విజయం తథ్యం

నాప్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికలలో జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు తథ్యమని నాప్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు అన్నారు. ప్రభుత్వము స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ప్రకటన పార్టీ స్వాగతిస్తుందన్నారు. ఎన్నికలకు పార్టీ నాయకులు సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. 22 నెలల కాంగ్రెస్ పాలనలో 22 ఏండ్ల వెనుకబడి అభివృద్ధి కుంటుపడిందని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించే పరిస్థితిలో లేదన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ అధికారంలో ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని విధాలుగా లాభం చేకూరుందన్నారు. రాష్టంలోని ప్రజలు బిఆర్ఎస్ పక్షాన ఉన్నారని తెలిపారు. రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేటీఆర్ అధ్యక్షతన పార్టీ పటిష్టంగా ఉందని స్థానిక ఎన్నికలలో జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక స్థానాలు గెలిచి విజయ డంకా మోగించడం ఖాయమన్నారు. అధిష్టానం నిర్ణయానికి ప్రతి ఒక్కరు కట్టుబడి అధిష్టానం సూచించిన అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి



చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో పనిచేసిన విధంగా ప్రతి ఒక్క బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకొని జిల్లాలో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవాలని కోరారు. సమావేశంలో బిఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పాప గారి వెంకట స్వామి గౌడ్, సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు, నాయకులు లింగన్న గారి దయాకర్ రావు, కొమిరిశెట్టి లక్ష్మణ్, రాజేందర్, లింగం యాదవ్, వహీద్, శేఖర్ గౌడ్, పాప గారి శ్రీనివాస్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

.తీరొక్క రంగుల బతుకమ్మలతో ఆడపడుచులు..

కోలాటాలు,డీజే లతో మారుమోగుతున్న గ్రామాలు

*..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*

.తంగళ్ళపల్లి మండలంలోని పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు వైభవంగా జరుపుకున్నారు.ఎంగిలిపూల నుంచి మొదలైన బతుకమ్మ సంబరాలు సద్దుల బతుకమ్మతో ముగిసాయి.బతుకమ్మ పండుగ కోసం గ్రామాల్లో స్థానిక నాయకులు,అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు.తీరొక్క రంగుల తో పేర్చిన బతుకమ్మలను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో చెరువుల్లో,బతుకమ్మ తెప్పలలో నిమజ్జనం చేశారు.వాడ,వాడల బతుకమ్మలను పెట్టి మహిళలు కోలాటాలు,ఆట,పాటలతో బతుకమ్మ ఆడారు. తంగేడు,గునుగు,పట్టు కుచ్చులు,బంతిపూలతో పాటు వివిధ రకాల



ప్రకృతి పూల తో పేర్చిబతుకమ్మలో గౌరమ్మను ఉంచి భక్తి,శ్రద్ధలతో మహిళలు ఆధ్యాత్మికతను చాటారు. సంప్రదాయంలో భాగంగా మహిళలు తమ వెంట తెచ్చుకున్న పిండి,పదార్థాలను ఒకరికొకరు ఇచ్చుకొని వాయినాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## హుజురాబాద్ డివిజన్‌లో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు

ఎమ్మెల్యే కౌశిక్, ఎమ్మెల్సీ వెంకట్, కాంగ్రెస్ నేత ప్రణవ్‌ల సుడిగాల పర్యటన..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*



తెలంగాణ పల్లెల్లో.. పట్టణాల్లో.. మన నాగరికతకు నిలువెత్తు దర్పణం సద్దుల బతుకమ్మ సంబరాలు. తొమ్మిది రోజుల పాటు చిన్న బతుకమ్మ ఆటలు ఆడిన పిల్లలు, యువతులు, మహిళలు అంబరాన్నంటే సంబరాలతో తొమ్మిదోవ రోజున సద్దుల బతుకమ్మ పండుగను ప్రకృతిలో లభించే తీరొక్క పూలతో సప్తవర్ణాలను ఇంద్రధనస్సులాగా పేర్చి.. గుమ్మడిపువ్వు గౌరమ్మతో పాటు పసుపు ముద్ద గౌరమ్మను అత్యంత భక్తిశ్రద్దలతో పూజించి, నైవేద్యాలను సమర్పించగా సోమవారం సాయంత్రం గౌరమ్మతల్లి పూజలు అందుకుంటున్న వేళ, ఒక్కసారిగా అక్కడక్కడ గంగమ్మ తల్లి చిన్న చిన్న చిరు జల్లులు కురిపించి, గౌరిదేవిని తడిపేసింది. హుజురాబాద్ డివిజన్ పరిధిలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో మహిళలు, యువతులు, పిల్లలు, బతుకమ్మ ఆటలు నియోజకవర్గ

ప్రాంతంలో 4.30 గంటలకు ప్రారంభమై, రాత్రి 10.00గంటల వరకు అత్యంత భక్తిశ్రద్దలతో ఆట, పాటలతో ఆనాందోత్సహాల మధ్య బతుకమ్మలను ఆయా ప్రాంతాలలో ఆడి, నిమజ్జనం చేసారు. మహిళలు బతుకమ్మ ఆటలు ఆడి పెద్దలు, చిన్నలు తరించిపోయారు. నాటి కృతయుగం నుండి నేటి కలియుగం వరకు శివపురాణంలో గంగమ్మతల్లి, గౌరిదేవిల మధ్య జరిగిన సంవాదం నేటికి పల్లెల్లో ప్రజలు కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. అనాడు మూడు కోట్ల జీవరాసులు అన్నపానీయాలు లేకుండా అలమటిస్తుంటే అది చూడలేక భగీరథుడు అనే మహర్షి చేసిన తపస్సు మేరకు పరమశివుడు పాతలం నుండి గంగదేవిని భూమిపై పరుగులెత్తించడంతో జీవకోటి తట్టుకోలేకుండపోయింది. ఆ వెంటనే శివుడు గంగమ్మతల్లిని బంధించి, తన జటజూటాలలో తలపై నిలుపుకోవడంతో అది చూసిన గౌరమ్మతల్లి శివునితో వాగ్వాదానికి దిగినట్లు పెద్దలు చెబుతారు. ఆ సమయంలో గంగమ్మతల్లి, గౌరిదేవిల మధ్య జరిగిన సంవాదంలో ప్రతియేట సద్దుల బతుకమ్మనాడు నువ్వేంత అలంకరించుకున్న గంగజలంతో నిన్ను తడిసి, ముద్దచేస్తానని గంగమ్మతల్లి చేసిన శపథంతో నాటి నుండి నేటి వరకు యుగయుగాలుగా సద్దుల బతుకమ్మ పర్వదినాన బతుకమ్మలలో పొందుపర్చిన పసుపుముద్ద గౌరి దేవిని గంగమ్మతల్లి తడిపి, చివరకు తన గంగజలంలోనే బతుకమ్మలను తనలోని చెరువులలో, కుంటలలో, వాగులలో వేస్తారని పెద్దలు చెబుతున్న పురాణాలు ఇతిహాసాలు ఇక్కడ అక్షరాల అదే జరిగింది.

వివరాల్లోకి వెళ్తే హుజురాబాద్ డివిజన్ పరిధిలోని గ్రామాలలో గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్లు, కార్యదర్శులు, కారోబార్లు, మాజీ ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు, చెరువులు, కుంటలు, దేవాలయాల ముందు బతుకమ్మ ఆటలు ఆడుకోవడానికి విద్యుత్ దీపాలు, ఇతరత్ర అలంకరణతో సర్వంగా సుందర ంగా ఏర్పాట్లు చేసారు. ఈ బతుకమ్మ ఆటల్లో మహిళలు, యువతులు, పిల్లలు ఎక్కడిక్కడి నుండో తమ మెట్టింటినుండి పుట్టినింటికి వచ్చి చిన్ననాటి స్నేహితులను, బంధువులను, గ్రామస్తులను బతుకమ్మ ఆటల వద్ద కలుసుకుని, పులకరించిపోయారు. దీనికి తోడు విద్యుత్ ఫ్లడ్ లైట్లు, డిజె సౌండ్ సిస్టంలు, మిరిమిట్లు కొలిపే విద్యుత్ లైట్లు అందరిని ఆకట్టుకున్నాయి. ఐదు మండలాల పరిధిలో సద్దుల బతుకమ్మ ఆటల్లో పాల్గొన్న ఆడపడుచులను హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, మున్సిపాలిటీల మాజీ చైర్మన్లు తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, గందె రాధిక శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్లు దేశిని స్వప్న కోటి, కొలిపాక నిర్మల శ్రీనివాస్‌లు, మున్సిపల్ కమీషనర్లు మహ్మద్ అయాజ్, సమ్మయ్యలు మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మలలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హుజురాబాద్ ఎసిపి వి మాధవి ఆధ్వర్యంలో జమ్మికుంట, హుజురాబాద్ సిఐలు రామకృష్ణగౌడ్, లక్ష్మినారయణ, కర్ణాకర్, పులి వెంకట్‌ల ఆధ్వర్యంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రత ఏర్పాట్లు చేపట్టారు.





## ఇల్లంతకుంటలో బతుకమ్మ సంబరాలు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



మండలములోని ఆయా గ్రామాలలో మహిళలు సోమవారం బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఉదయాన్నే కుటుంబ సభ్యులు తలంటూ స్నానాలు ఆచరించి అనంతరం తీరొక్క పూలతో బతుకమ్మను అలంకార ప్రాయంగా పేర్చారు. మహిళలు కొత్త దుస్తులు ధరించి గ్రామ కూడలిలో బతుకమ్మ ఆట ఆడి పాడి అనంతరం అందుబాటులో ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు.మండలములోఅన్ని గ్రామాల్లో బతుకమ్మను 9వ రోజు నిమజ్జనం చేశారు.

## సరస్వతి మాత అవతారంలో అమ్మవారు

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*



తంగళ్ళపల్లి మండలం కస్బే కట్కూర్ గ్రామంలో సరస్వతి మాత అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.అమ్మవారికి 108 రకాల నైవేద్యాలు సమర్పించి భక్తు లు,గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు.దుర్గమ్మ తల్లి దీవెనలు గ్రామస్తులపై ఉండాలని మండప నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార ్యక్రమంలో భక్తు లు,మ హిళ లు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారము సాయంత్రం గంభీరావుపేట మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. తీరొక్క పువ్వుతో బతుకమ్మను పేర్చి పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మ ఆటపాటలతో బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మను స్థానిక చెరువులను నిమజ్జనం చేశారు. మండల కేంద్రంలోని నమాజ్ చెరువు బతుకమ్మ ఘాటు వద్ద మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హమీద్ డీజే ను ఏర్పాటు చేశారు. డీజే బతుకమ్మ పాటలతో పెద్ద ఎత్తున మహిళలు ఉత్సాహంగా వేడుకలలో పాల్గొన్నారు.

## సరస్వతి మాతగా దుర్గాదేవి దర్శనం

*భూదాన్ పోచంపల్లి,సెప్టెంబర్ 29, ప్రభాత వార్త*

:దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారు సరస్వతి మాతగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మార్కండేయ స్వామి దేవాలయం లో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా సరస్వతి అవతారంలో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సీత సత్యనారాయణ చిన్నారులకు పలకలు పంపిణీ చేసి అనంతరం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. పురపాలక కేంద్రంలోని మహమ్మాయ కాలనీలో శ్రీ దుర్గా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.,వంశీ ,శివ పవన్ ,తదితరులు ఉన్నారు.

జగిత్యాల వార్త

# ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను తప్పకుండా పాటించాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ రాజా గౌడ్, ఆర్డీవో లు, ఎంపిడివో లు,మున్సిపల్ కమీషనర్ లు లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు.రెండు విడతలలో స్థానిక సంస్థలను, 3 విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి. నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టి రిపోర్ట్ అందించాలని అన్నారు.ఓటర్లను ప్రభావితం చేసేలా, ఎంసిసి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాలలో, సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘనలు చేస్తే వారిపై ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ. గౌతమ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిణి మదన్ మోహన్, జిల్లా నోడల్ అధికారులు, ఎంపిడివో లు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ఐదు దశల్లో ఎన్నికలు

### రెండు దశల్లో ఎంపీటీసీ జెడ్పిటిసి ..

### మూడు దశల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు

**పత్రిక సమావేశంలో విడుదల చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**




జగిత్యాల జిల్లాలో ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు.ఎంపీటీసీ,జెడ్పిటిసి గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్సీ ఈ) రాణికుముదిని వెల్లడించారు.ఈ నేపథ్యంలో జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూజిల్లాలో తొలి రెండు దశల్లో ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికలు మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎంపిటిసి, జెడ్పిటిసి లకు అక్టోబర్ 23న తొలి విడత 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు తొలి విడత అక్టోబర్ 31న రెండో విడత నవంబర్ 4న మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదే రోజు గ్రామపంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ జెడ్పిటిసి ఓట్ల లెక్కింపు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈరోజు నుండి మోడ్ అఫ్ నోటిఫికేషన్ అమలులో ఉన్నందున పోస్టర్స్, వాల్ రైటింగ్స్, బ్యానర్లు తొలగింపునకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఈరోజు నుండి ఎటువంటి సమావేశాలు నిర్వహించాలన్న తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించేందుకు ప్రత్యేకంగా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండ్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజా గౌడ్, జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి, డిపివో మదన్ మోహన్ పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**బీర్‌పూర్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం, నర్సింహులపల్లె గ్రామంలో దసరా పండుగను పురస్కరించుకుని గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ క్రికెట్ పోటీలను విజయవంతం చేయడానికి గ్రామ ప్రజాప్రతినిధులు, యువత ముందుకొచ్చి సహకరించడం పట్ల నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, యువతను ఆన్లైన్ బెట్టింగ్, డ్రగ్స్ వంటి దురలవాట్లకు దూరం చేయడమే ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశమన్నారు. యువతను క్రీడలవైపు ప్రోత్సహించడం ద్వారా వారిలో శారీరక, మానసిక వికాసం పెంపొందించవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ నర్సింహులపల్లె యువత చురుకుదనం, క్రీడాస్ఫూర్తిని అభినందించారు. క్రీడల వల్ల క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి అలవడతాయని, ఇది జీవితంలో విజయం సాధించడానికి చాలా అవసరమని చెప్పారు. ఈ టోర్నమెంట్ గ్రామంలోని యువతకు ఒక గొప్ప అవకాశమని, ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆటగాళ్లు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు కలిసి టోర్నమెంట్ ప్రారంభ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పలు కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ గ్రామాలలో పలు కుటుంబ సభ్యులను సోమవారం రోజున డాక్టర్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పరామర్శించారు నర్సింగపూర్ గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ వర్కర్ మేక శంకరయ్య కొడుకు మేక నాగరాజు అనారోగ్యం తో మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు అనంతరం అంతర్గం గ్రామానికి చెందిన ఎల్లా రమేష్ ఇటీవల అనారోగ్యం తో గర్వందుల శ్రీహరి రోడ్డు ప్రమాదంలో దొమ్మటి నారాయణ సోమవారం గుండె పోటు తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు వెంట గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట తాజా మాజీ సర్పంచ్ సరోజన మల్లారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ చంద్రయ్యా వెంట గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన చెరువుకట్ట మరమ్మత్తులు చేపట్టాలి

### -కలెక్టర్‌కి మాజీమంత్రి టి జీవన్ రెడ్డి లేఖ

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి చెరువు కట్టను మాజీ మంత్రి జీవన్ రెడ్డి సోమవారం రోజున పరిశీలించారు దాదాపు 1000 ఎకరాల ఆయకట్టు విస్తీర్ణతతో, అత్యంత ప్రాధాన్యత ఉన్న కండ్లపల్లి చెరువు ఈ మధ్య దాదాపు 2 సంవత్సరాల క్రితం చెరువు కట్ట బలపరచడంతో పాటు ఆనకట్ట మత్తడి కూడా పున: నిర్మాణం చేయటం జరిగినప్పటికీ ఈ మధ్య ఆగష్టు సెప్టెంబర్ మాసాలలో కురిసిన అధిక వర్షాలకుతోడు, పై నుండి ఎస్సారెస్పీ వరద నీరు కూడా అధికంగా చేరుతుండటముతో కండ్లపల్లి చెరువు నిరంతరం పొంగిపొర్లుతుండడంతో చెరువు కట్ట మధ్యలో బహుశ భూమి అడుగు నుండి బొయ్యారం ఉండి ఉండటముతో, దాదావు 2 గజాల వరకు నెర్రెలతో కృంగి పోవటము జరిగినది. ఇట్టి కృంగిపోయిన మధ్య భాగంలో తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టినప్పటికీ, తిరిగి ఆ ప్రాంతం దాదాపు వెడల్పులో 10 మీటర్ ల పైగా నెర్రెలు కొట్టుతూ కృంగిపోవుట, పునరావృతం అవడం వలన చెరువు దిగువన ఉన్న ఆయకట్ట పొలాల రైతులతోపాటు, దిగువన గల కండ్లపల్లి హనుమాజీపేట గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారని ఈ పరిస్థితులలో, కండ్లపల్లి చెరువు కట్ట మధ్యలో కృంగిపోతున్న దృష్ట్యా దానికి సంబంధించిన పూర్తిస్థాయిలో మరమ్మతులకుతోడు, తక్షణ ప్రమాదాన్ని నివారింప చేయుటకు చెరువులో నీటి మట్టం తగ్గించడానికి చెరువుకు ఉన్న 4 తూముల నుండి నీటి విడుదలతో చెరువు నీటి మట్టం తగ్గింపుతోపాటు, కృంగిన కట్టకు మరమ్మతు కృంగ టానికి గల కారణాలను అన్వేషించి, పూర్తిస్థాయిలో నివారణ చర్యలు చేపట్టు టకు వరద నష్టం మరమ్మత్తులు కు తగు చర్యలు చేపట్టగలరని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ను తన లేఖ ద్వారా కోరారు

# జిల్లా కలెక్టర్ ను కలిసిన నూతన గ్రూప్ I ఉద్యోగిని

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**



సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ను ఇటీవల నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి కన్నం హరిణి మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా మండలం బోయిన్పల్లి అనంతపల్లి గ్రామా నికి చెందిన కన్నం హరిణి 499. 5 మార్కులు, 55 వ ర్యాంక్ రావడంతో డిప్యూటీ కలెక్టర్ గా ఎంపిక చేయబడి కన్నం హరిణి జిల్లాకు శిక్షణ కోసం కేటాయించడం జరిగింది. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత సోమవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ గా విధులలో చేరారు.

# భక్తి శ్రద్ధలతో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**





జగిత్యాల మండలం పలు రూరల్ గ్రామాలు కల్లెడ పొలాస పోరండ్ల ధర్మారం గ్రామాలలో తెలంగాణ సంస్కృతి,సాంప్రదా యాలకు ప్రతీక సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు సోమవారం భక్తిశ్రద్ధ లతో జరుపుకున్నారు ఇంటింటి నుండి పలు రకాల బతుకమ్మలను తీరొక్క పూలతో పేర్చి ప్రధాన కూడళ్ల వద్ద ఉంచి బతుకమ్మ పాటలతో ఆటలాడుతూ పెద్ద ఎత్తున మహిళలు సందడి చేశారు అనంతరం ఆయా గ్రామాల చెరువులలో నిమజ్జనం చేశారు



# రెనే హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వ్యాధి శిబిరం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

ప్రపంచ గుండె దినోత్సవంను పురస్కరించుకొని కరీంనగర్ రెనే హాస్పిటల్ గుండె వ్యాధుల విభాగం ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో నిర్వహించినట్లు రెనే హాస్పిటల్ యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొంది..ఈ శిబిరానికి ప్రజల వద్ద నుండి అనూహ్య స్పందన లభించిందనీ పేర్కొన్నారు. గుండె జబ్బులతో ఇబ్బంది పడుతున్న సుమారు 250 మంది పెద్దలు,పిల్లలకు పరీక్షలు చేయించుకున్నట్లూ తెలిపారు.ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ దినకర్ తాటిమట్ల, రోబోటిక్ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ సిరిపురపు రవికుమార్, చిన్న పిల్లల గుండె వైద్యులు డాక్టర్ రాజా విజేందర్ రెడ్డి లు పాల్గొనీ ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి,గుండె జబ్బులు రాకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించి,అందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.ముఖ్య అతిథిగా కలెక్టర్ పమేలా సత్పతి హాజరైనట్లు పేర్కొన్నారు.ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామికి ధన్యవాదాలు తెలిపారు. గుండె



వైద్యులను కలెక్టర్ సన్మానించారు.ప్రభుత్వ హాస్పిటల్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ జి వీరారెడ్డి,రెనే హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్ర చారి,నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ బాబు,జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, మార్కెటింగ్ మేనేజర్ అభిలాష్ రెడ్డి,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నట్లు వెల్లడించారు...

# వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

ఆధునిక జీవితంలో ఒత్తిడి, ఆందోళన,వ్యాధులు పెరిగాయని ప్రతి ఒక్కరూ రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. సోమవారం ప్రపంచ హృదయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన ఆస్పత్రిలో నగరంలోని రెనె హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఈసీజీ, 2డి ఏకో, స్క్రీనింగ్ నిర్వహించారు. ఈ శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. గుండె జబ్బుల బారిన పడే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందన్నారు.కార్డియాక్ అరెస్టులపై, సీపీఆర్ చేయడంపై అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోజు 40 నిమిషాల పాటు వ్యాయామం లేదా నడక అలవర్చుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా గుండె పరీక్షలు



చేయించుకున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు.సుమారు 140 మందికి పరీక్షలు చేసినట్లు వైద్యులు తెలిపారు.శిబిరం ఏర్పాటు చేసినందుకు రెనె హాస్పిటల్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటె డెంట్ వీరారెడ్డి, ఆర్ఎంవోలు నవీన,సుధాకర్, వైద్యులు ఉదయ్ ఆదిత్య,రెనె హాస్పిటల్ వైద్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండలంలో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి.గ్రామాల్లో వాడలన్ని పూలవనాలుగా మారాయి.మహిళలు, యువతులు, చిన్నారుల ఉయ్యాల పాటలు మారుమ్రోగాయి. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడగా ఊరూరా జాతర సాగింది. అనంతరం చెరువులు, కుంటలు , నిమజ్జనం చేశారు.అనంతరం వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు.గన్నేరువరం: మండలం లో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు, యువతులు, చిన్నారులు కొత్త బట్టలు ధరించి . తీరొక్క పూలు గునుగు, తంగేడు పూలతో బతుకమ్మలను పేర్చి ఆయా గ్రామాల్లోని కూడల్ల



పెట్టిన బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో బంగారు గౌరమ్మ ఉయ్యాలో అంటూ మహిళలు పాటలతో వాడ వాడల మారుమ్రోగింది.అనంతరం ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటలు లో నిమజ్జనం చేసి పోయిరా గౌరమ్మ.. పోయి రావమ్మా అంటూ వీడ్కోలు పలికారు.

# మానకొండూరులో వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

పూల వనాలుగా మారిన పల్లెలు

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మానకొండూరు మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం అంబరన్నాంటాయి. పల్లెలు పూలవణాలు గా మారాయి. మహిళలు యువకులు చిన్నారులు బతుకమ్మ ఉయ్యాల పాటలతో ప్రతి పల్లెలో డీజే చప్పులతో సందడి నెలకొన్నది. ఎంగిలి పూలతో మొదలైన బతకమ్మ సంబరాలు తొమ్మిది రోజుల పాటు పండుగ వేడుకలు కొనసాగుతూ సద్దుల బతుకమ్మతో ముగిశాయి. దేశంలో ఎక్కడలేని విధంగా పూలనే పూజించే గొప్ప పండుగ తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులు చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రతి ఇంటిలో గునుగు, తంగేడు, తీరక రంగురంగుల పువ్వులతో బతకమ్మను పేర్చి గ్రామ కూడలిలో తీసుకొచ్చి ఉయ్యాల పాటలు పాడారు. మానకొండూరు మండల కేంద్రంలోని చెరువు కట్ట సమీపంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బతుకమ్మ నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేపట్టారు. కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారికి ఇరువైపులా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. మానకొండూరు చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు కరీంనగర్ పట్టణం, మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుండి బతుకమ్మలను చెరువు కట్ట సమీపంలోకీ తీసుకువచ్చి ఆటపాటలతో కోలాటలు, నృత్యాలు చేపడుతూ మహిళలు బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించుకున్నారు. బతుకమ్మ వేడుకల వద్ద ఎలాంటి ఆవంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మానకొండూరు సిఐ సంజీవ్ కుమార్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం బతుకమ్మలను చెరువులో, కుంటల్లో నిమజ్జనం చేపట్టారు. ఈ బతుకమ్మ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, వాల అంజుత్ రావు, మార్కెట్ డైరెక్టర్ రామిడి శ్రీనివాస్ రెడ్డి, గసిగంటి సంపత్, ప్రేమ్ కుమార్, కొండ్ర సురేష్, గుడాల మహేందర్, గుజ్జ ప్రభాకర్, బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి, గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి, రాపాక ప్రవీణ్, మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీలు. పలు పార్టీల నేతలు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## మహాశక్తి ఆలయంలో ఎమ్మెల్యే గంగుల ప్రత్యేక పూజలు


**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:**



నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం కరీంనగర్ చైతన్యపురి లోగల మహాశక్తి ఆలయంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌తో కలిసి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగుల వెంట నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు,గందె మహేష్, వాల రమణారావు,పలువురు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## సన్ షైన్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



వరల్డ్ హార్ట్ డే సందర్భంగా సోమవారం కరీంనగర్ సన్ షైన్ హాస్పిటల్ లో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించిన్నట్లు హాస్పిటల్ యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఉచిత గుండె వైద్య శిబిరంలో 80 మంది పైగా ఈసీజీ, 2డి ఎకో,కార్డియాలజీ కన్సల్టేషన్ తో పాటు ఉచిత వైద్య సలహాలు, సూచనలు పొందినట్లు తెలిపారు.సన్ షైన్ హాస్పిటల్ సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎం వినోద్ కుమార్ మాట్లాడుతూ గుండె పదిలంగా ఉండడానికి రోజు చురుకైన నడక, యోగ, ఈత లేదా సైక్లింగ్ వంటి ఏరోబిక్ వ్యాయామాలు గుండె ఆరోగ్యానికి చాలా మంచివని తెలిపారు.గుండెకు మేలు చేసే ఆహరరాలైన పండ్లు , కూరగాయలు , తక్కువ కొవ్వు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలి సూచించారు.అలాగే చక్కర అధికంగా ఉన్న ఆహారాలు , కొవ్వు పాల ఉత్పత్తులు తీసుకోవడం మానెయ్యాలి అని తెలిపారు .ఇప్పటికే గుండె జబ్బుతో బాధపడుతున్న వారు ఎప్పటికప్పుడు బిపి, షుగర్ తో పాటు గుండె పనితీరు పరీక్షలను చేసుకుని సంబంధిత వైద్యుల సలహాలు,సూచనల మేరకు మందులు వాడాలని తెలిపారు. సన్ షైన్ హాస్పిటల్ సీఈవో డాక్టర్ టి. సురేష్ కుమార్ మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ అనే దృక్పథంతో కరీంనగర్ సన్ షైన్ హాస్పిటల్, వైద్యులు, సిబ్బంది పనిచేస్తున్నారని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో అర్హులైన 100 మంది పేదవారికి ఉచిత డయాలసిస్ చికిత్సను అందిస్తున్నామని తెలిపారు. ఉచిత గుండె వైద్య శిబిరంలో కార్డియాలజీ విభాగం సిబ్బంది రాజేందర్,అనూష,శంషాద్దీన్, సంధ్య,రజిత,గీత వైద్య సిబ్బంది పాల్గొన్నట్లు వెల్లడించారు..

## బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**ప్రభాతవార్త- పెద్దపల్లి:**

తెలంగాణ ఆడపడుచుల సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం ఎలిగేడు మండలం శివ పెల్లి గ్రామంలోని పెద్దపెల్లి ఎమ్మెల్యే స్వగ్రామంలో ఈరొక్క బతుకమ్మ పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు

# పార్టీల అధినేతల వైపే.. అభ్యర్థుల ఎదురుచూపులు..

**హుజురాబాద్‌లో ఎన్నికలు చాలా కాస్ట్లీగురూ..**

**సెకండ్ క్యాడర్‌కు కలిసిరాని అదృష్టం..**



**జమ్మికుంటప్రహుజురాబాద్, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్రామపంచాయితీల పాలన 2024 ఫిబ్రవరి2తో ముగియడంతో నాటి నుండి నేటి వరకు గ్రామపంచాయితీలలో ప్రత్యేక అధికారుల పాలన మండలాలు, జిల్లా పరిషత్‌లలో స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగుతూ వస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి స్థానిక సంస్థల ఎన్నికలు ఇదిగో.. అదిగో అంటూ 20నెలల 28రోజులు పుణ్యకాలం గడిచి పోయింది. గతంలో దేశంలో వర్షకాలం వచ్చిందంటే అతివృష్టి, అనావృష్టిల వల్ల చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండేవి. ఎక్కడైన తుఫాన్ ప్రభావం వల్ల ఆస్తినష్టం, ప్రాణనష్టం జరిగేది. ఇప్పుడు వాతవారణంలో వచ్చిన మార్పుల వల్ల ఉత్తరాది మొదలుగకుని, హైద్రాబాద్ దక్షిణాది వరకు "క్లౌడ్ బ్లాస్ట్" వర్షాలు కురిసి, ఆస్తినష్టం, ప్రాణనష్టం జరిగినట్లుగా ఒక్కసారిగా బిసి రిజర్వేషన్‌లు 42శాతం పుణ్యమా అంటూ స్థానిక సంస్థల ఎన్నికలు క్లౌడ్ బ్లాస్ట్ ఎలక్షన్‌లుగా మారిపోవడంతో ఈ రిజర్వేషన్ల వల్ల కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధితో పాటు హుజురాబాద్ నియోజక వర్గంలోని ఐదు మండలాల పరిధిలో అధికార కాంగ్రెస్ పార్టీ, బిఆర్‌ఎస్ పార్టీ, భారతీయ జనతా పార్టీలలో గ్రామాల నుండి పట్టణాల వరకు సెకండ్ క్యాడర్ లీడర్లుగా సంవత్సరాల తరబడి పనిచేస్తున్న నేతలకు రిజర్వేషన్లు ఒక్కసారిగా షాక్ ఇవ్వడంతో అన్ని పార్టీల రాజకీయ నాయకులు చతికినపడిపోయారు. గత ఐదు సంవత్సరాలుగా సర్పంచ్‌లుగా, ఎంఎ టిసిలుగా, ఎంపిపిలుగా, జెడ్పిటిసిలుగా, జెడ్పిచైర్మన్లుగా పోటి చేసి, రాజ్యాధికారం చేపట్టలన్న సెకండ్ క్యాడర్ నేతలలో ఆశలు ఒక్క సారిగా అడిఆశాలై పోయాయి. ఐదు మండలాల పరిధిలోన 108 గ్రామ పంచాయితీల పరిధిలో ప్రస్తుతం వెలువరించిన రిజర్వేషన్ల ప్రకారంగా అన్ని రాజకీయ పార్టీల అధినాయకులకు సరైన అభ్యర్థులు లభించక కులాల ప్రాతిపాదికన అభ్యర్థుల కోసం వేట కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం రిజర్వేషన్లు లభించిన సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానాలలో అభ్యర్థులు పోటీచేయాలంటే వారి చేతిలో తగినంత ఆర్థిక స్థోమత లేక అన్ని రాజకీయ పార్టీల అధినేతల వైపు పోటీ చేయబోయే అభ్యర్థులు ఆర్థిక సహాకారం కోసం ఎదురుచూపులు చూస్తున్నారు.. రాజకీయ పార్టీ ఇష్టమే.. ఆ పార్టీ నాయకుడంటే మరి ఇష్టం. మా దగ్గర చేతిలో చిల్లిగవ్వలేదు. ఏమైన సహాయం చేసి, గతంలో మీ గెలుపుల కోసం మేము తిరిగినట్లుగా మా కోసం, మా అధినేతలు తిరుగుతే మా గెలుపు ఖాయమంటూ కొత్తగా పోటీచేయబోయే అభ్యర్థులు అశల పల్లకిలో ఊరేగుతున్నారు. ఇది ఇలా ఉండగా, అనేక మేజర్ గ్రామ పంచాయితీలలో సర్పంచ్, ఎంపిటిసి అభ్యర్థులుగా పోటీ చేయలనుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు ఒక్కసారిగా రిజర్వేషన్ల వల్ల షాక్‌కు గురికావడంతో, ఆ గ్రామాలలో ఎస్సి, ఎస్టి, బిసి, అభ్యర్థుల కోసం పార్టీల నాయకులు వాళ్ల బలపర్చిన వ్యక్తులుగా, వాళ్ల మనుషులుగా, ముద్రవేస్తూ, వారిని పోటీలో నిలపడానికి గ్రామాలలో పండుగ పూట అభ్యర్థుల కోసం అన్వేషిస్తున్నారు. ఆ గ్రామంలో రిజర్వేషన్లకు అనుకూలమైన అభ్యర్థులకు మంచి పేరు ఉన్నది. మంచి సామాజిక కులాల మద్దతు ఉంది. అన్ని ఉన్నవికానీ, ఆర్థికంగా లక్షలకు లక్షలు లేకపోవడంతో ఇక మీ దయ.. మీరు ఖర్చు పెడుతే.. మేము మీ మనుషులుగా పని చేస్తాం.. మీ వెంట ఉంటాం.. మీ మనుషులుగా ఉంటాం అంటూ హామీ ఇస్తున్నారు. దీనితో రాజకీయ పార్టీల నాయకులు అభ్యర్థుల కోసం గ్రామాలలో కసరత్తులు ముమ్మరం చేసారు.

**ఇది హుజురాబాద్ నియోజకవర్గం.. ఇక్కడ రాజకీయాలు చాలా కాస్ట్లి గురూ..**

తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా హుజురా బాద్ నియోజకవర్గం ఉద్యమాల పురటిగడ్డగా నాటి రజకార్ల నుండి మొదలుకుని, నిన్నటి మావోయిస్టు పార్టీ ఉద్యమాల వరకు, నేటి రాజకీయ పార్టీల నాయకుల వరకు ఉద్య మాలలో పురటిగడ్డగా పేరుపొందిన హుజురా బాద్ ప్రజాస్వామ్య విధానాలకు నిలువుటద్దం. అలాంటిది 2021 ఆక్టోబర్‌లో జరిగిన హుజురాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నికలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు హుజురాబాద్‌లోని లక్షలాది మంది ఓటర్లకు రాజకీయ రంగులు పులిమి, పైసామే పరమాత్మ అనే విధంగా ఓట్లను నోట్లతోనే కొనాలనే సిద్దాంతంతో ఈ ఒక్క నియోజకవర్గంలోనే అనాడు వందలాది కోట్ల రూపాయలు 5-6 మాసాల వరకు నియోజకవర్గంలో ఏరులై పారించడంతో, భారత దేశంలోని నలుదిక్కులు హుజురాబాద్ వైపు తొంగిచూసింది. ఇక్కడి యువతి, యువకులు పూర్వ కాలం నుండి ఓట్లేసి వస్తున్న పెద్దమనుషులు గతంలో ఒక్కప్పుడు జరిగిన ఎన్నికలకు 2021లో జరిగిన ఉప ఎన్నికల తేడాలను నెమరువేసుకుంటూ, అబ్బో రాజకీయాలు ఇంత కాస్ట్లీగా ఉంటాయా..? సొమ్ము ఉన్నవాళ్లే రాజకీయాల్లోకి రావాలా..? విద్యావంతులు, బుదిమంతులు, సామాజిక స్పృహా కల్గినవారు, సమాజ సేవ చేసేవారు. రాజకీయాల్లోకి వచ్చి వార్డుల సభ్యునిగా పోటి చేసిన, మహాకవి శ్రీశ్రీ చెప్పినట్లు " డబ్బులేని వాడు డుబ్బుకు గొరగాడు "అన్న సంకేతాలు ఈ నియోజకవర్గంలో సర్వత్ర వ్యాపించాయి. ఇప్పుడు జరిగే స్థానిక ఎన్నికలలో ఒక వార్డు సభ్యునిగా గెలవాలంటే 5లక్షలు, సర్పంచ్‌గా గెలవాలంటే యాభై లక్షలు, ఎంపిటిసిగా గెలవాలంటే 30-40 లక్షలు, జెడ్పిటిసిగా గెలవాలంటే కోటి 50లక్షల నుండి, 2కోట్ల రూపాయల వరకు ఖర్చు అవుతుందని, రాజకీయంగా విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. అందులోను హుజురా బాద్ నియోజకవర్గం కావడంతో గతంలో జరిగిన ఎన్నికల్లో డబ్బును ఎరచూపిన నాయకులు, ఇప్పుడు డబ్బులు ఇవ్వకపోతే పరిస్థితులు ఏ విధంగా దాపరిస్తాయోనని పోటీ చేయబోయే అభ్యర్థులు ఆలోచనలతో మల్లగుల్లాలు పడుతున్నారు. ఏదిఎమైనప్పటికి మారిపోయిన రిజర్వేషన్ల వల్ల ఎన్నికలకు ఖర్చుపెట్టే సామాజిక వర్గాలు దూరం కావడంతో, ఎస్సి, ఎస్టి, బిసిలుగా ఉన్న సామాజిక వర్గాలు ఏ మేరకు రాజకీయంగా ఎన్నికల ఖర్చులకు బరించ గలుగుతాయో..? మూడు ప్రధాన రాజకీయ పార్టీల అధినేతలు ఈ చిన్న సామాజిక వర్గాలపై ఎంత ప్రేమ చూపిస్తాయో..? వేచి చూడాల్సిందే.

# హుజూరాబాద్ వార్త



## గ్రూప్ - 2 లో ఎక్సైజ్ ఎస్ఐగా కిషోర్ ఎంపిక

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



ఇటీవల విడుదల అయిన గ్రూప్ - 2 ఫలితాలలో ఎక్సైజ్ ఎస్ఐ గా హుజురాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామానికి చెందిన మొగిలిచెర్ల కిషోర్ ఎంపికయ్యారు. కాగా 2017లో పోలీస్ శాఖలో టిఎస్‌ఎస్పీ కానిస్టేబుల్ గా, 2020, 2024లో సివిల్ కానిస్టేబుల్, 2019 పంచాయతీ కార్యదర్శి ఉద్యోగాలు సంపాదించాడు. తాజాగా విడుదలైన గ్రూప్ - 2 ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపిక కావడం జరిగింది. ఒకరే ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం ద్వారా తన పట్టుదల, శ్రమ ఫలిస్తే ఎలా విజయాన్ని అందుకోవచ్చో కిషోర్ నిరూపించాడు. ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న యువతకు ఆయన విజయగాథ ప్రేరణగా మారింది. ఐదు ఉద్యోగాలు సాధించిన కిషోర్ ను గ్రామస్తులు, స్నేహితులు, బంధువులు అభినందించారు.

## ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని సన్మానించిన రాష్ట్ర బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు

**వీణవంక, ప్రభాత వార్త:**



కరీంనగర్ జిల్లా వీణవంక మండల నూతన టియుడబ్ల్యూజె (ఐజెయు) ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకోగా, పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర బిఆర్‌ఎస్ నాయకుడు పరిపాటి రవీందర్ రెడ్డిని సోమవారం వీణవంక ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలవగా రవీందర్ రెడ్డి వారిని శాలువాతో సన్మానించారు. ఆయన వెంట తిప్పని ప్రశాంత్ గౌడ్, ఓల్లాల శ్రీకాంత్ గౌడ్, రాపర్తి శ్రీనివాస్ గౌడ్, గజ్జల శ్రీకాంత్ లు ఉన్నారు.

## బతుకమ్మతల్లి విగ్రహాన్ని ప్రారంభోత్సవం

**మంగపేట సెప్టెంబర్29, ప్రభాతవార్త .** మంగపేట మండలంలోని తహసిల్దార్ కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన విగ్రహాల ప్రారం భోత్సవం కార్యక్రమం లో ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా.సూర్య. హాజరయ్యారు. ఆయనకు పూల వర్షంతో మహిళలు స్వాగతం పలికారు.శిలాఫలకం ముందు కొబ్బరి కాయ కొట్టి, విగ్రహల ప్రారంభోత్సవం చేశారు.తెలంగాణా రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి , దనసరి.అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా.సూర్య మంగపేట మండలంలోని బతుకమ్మ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటుచేసిన బతుకమ్మ విగ్రహ ప్రారంభోత్సవానికి విచ్చేసి,శిలాఫలకం ముందు కొబ్బరికాయ కొట్టి,విగ్రహ ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ,,ఇలాంటి గొప్ప ఆలోచన చేసి,దాతలు ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి గొప్ప గొప్ప పనులు చేస్తున్నందుకు అభినందించారు.ఇట్టి కార్యక్రమానికి ఎల్లవేళలా సహకరించి, మహిళలకు అండగా నిలబడి ముందుండి నడిపించిన మంగపేట మండల అధ్యక్షులు మైల జయరాంరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, మంగపేట ప్రజానీకానికి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే,మహిళా సంఘాల నుంచి ఇంకా ప్రహరీగోడ, చిన్న పార్క్ ఏర్పాటుకు కూడా కృషి చేస్తామని సూర్య హామీ ఇచ్చారు.బతుకమ్మ తల్లి మహిళా సంఘం సూర్య ని సన్మానించగా, సూర్య యూత్ అందరూ కలిసి దాతలను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమానికి వారితో పాటు,, మండలంలోని సీనియర్ నాయకులు,జిల్లా నాయకులు,మండల నాయకులు,జిల్లాలోని యువజన కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కీ॥శే॥ రాజేశ్వరి జ్ఞాపకార్థం మహిళలకు తాగునీటి పంపిణీ

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



సద్దుల బతుకమ్మ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో రజక వాడకు చెందిన స్వర్గీయ నిమ్మటూరి రాజేశ్వరి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నిమ్మటూరి సాయి కృష్ణ బతకమ్మలకు వెళ్లే మహిళలకు తాగునీటి పంపిణీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య పాల్గొని తాగు నీటిని మహిళలకు అందించడం ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ తులసి లక్షణమూర్తి తదితరులు పాల్గొన్నారు. కాగా తల్లి జ్ఞాపకార్థం మహిళలకు నీరు అందిస్తున్న సాయి కృష్ణ ను పలువురు అభినందించారు.

## క్రికేట్ క్రీడలో అంతర్జాతీయ స్థాయికి పయనం రేవంత్ ప్రస్థానం!

**మేడారం ప్రభాతవార్త,, 29** చిన్నవయస్సులో ఉన్నప్పటికి క్రికేట్ క్రీడలో విజృంబన చేస్తున్నాడు ఈ యువక్రీడాకారుడు. ములుగుజిల్లాలోని తాడ్వాయి మండలం కాటాపురంకు చేందిన పాలకుర్తి రేవంత్ గౌడ్ క్రికేట్ క్రీడలో రాష్టస్తాయిలో విజయ పరంపరను సాదిస్తున్నాడు. కోచ్ అజ్మీరసురేష్ శిక్షణ లో బాగా నైపుణ్యత, ప్రతిభను పెంచుకున్నాడు. జిల్లానుంచి రాష్టస్థాయిలో జరిగిన క్రికేట్ క్రీడలో ఇతను ఉన్నజట్టు గెలవడం ఎంతో గొప్పతనంగా నిలిచింది. ఎక్కడో మారుమూల గ్రామం కాటాపురంలో ఉన్నప్పటికి, తనప్రతిభను ఆటలోచూపి గెలవడం అందరి అభిమానం పొందాడు. అందరి ఆశీర్వాదంతో ఉత్తరాఖండ్ హరిద్వార్ లో జరిగిన ఆటలో పాల్గొని అందరు ఆశ్చర్యపో విధంగా ఆడిన జరిగింది. పెదరికంలో ఉన్నప్పటికి ఆటలో తనప్రతిభను చూపించాడు. రాష్టస్తాయిలో కాటాపురం పేరుమారుమోగింది. తాను ఎందులోను తక్కవ కాదని నిరూపించాడు. క్రీకేట్ క్రీడలో రాణించి తనప్రస్థానం అంతర్జాతీయ స్థాయిలో పయనించాలని అందరూ ఆశీర్వదించాలి.

# గర్రెపల్లి చెరువును పర్యాటక కేంద్రంగా మార్చేందుకు కృషి

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

శివుడి విగ్రహం, బతుకమ్మ ఘాటు ప్రారంభం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని గర్రెపల్లి చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. గ్రామంలోని చెరువు వద్ద ఏర్పాటు చేసిన పరమశివుని విగ్రహ ప్రతిష్టాపన చేసి బతుకమ్మ ఘాటును గ్రామ ప్రజలు, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. దాదాపు 16 లక్షలతో గర్రెపల్లి చెరువు వద్ద నిర్మించిన విగ్రహాలు ఆహ్లాదాన్ని అందించే విధంగా ఉన్నాయన్నారు. గ్రామంలో చక్కటి వాతావరణాన్ని నెలకొల్పి ప్రజలు సాయంకాలం వేళలో ఆనందంగా గడిపేందుకు గ్రామంలో ఉన్న ప్రకృతిని అందంగా మలిచి ప్రజలకు చేరువలోకి తీసుకువచ్చేందుకు కృషి చేసిన వారిని అభినందించారు. కన్నా రమేష్ గౌడ్ గ్రామంలో చెరువులో శివుడి విగ్రహాన్ని , బతుకమ్మ ఘాటును ఏర్పాటు చేసేందుకు దాతల సహకారంతో ముందుకు వచ్చి అకుంఠిత దీక్షతో విగ్రహాలను పూర్తి చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. గర్రెపల్లిలో అతిపెద్ద చెరువు ఉండడంతో కింది గ్రామాలకు ప్రాణదారంగా చెరువు నీరు ఉపయోగపడుతుందని రైతుల పొలాలకు నీరును వినియోగించి పంటలు పండిస్తున్నారని అన్నారు. పైనుండి వచ్చిన నీరు చెరువులో చేరి నిండు కుండలా ఎప్పుడు కళకళలాడుతుందని అన్నారు. ఇక్కడి ప్రజలకే కాకుండా మండల ప్రజలకు ఈ ప్రాంతం చక్కటి టూరిజంలా ఉపయోగపడుతుందని అన్నారు. రానున్న రోజులలో మరింత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలి

ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ ప్రచారక్ భాను చందర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ ప్రచారక్ భాను చందర్ సూచించారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ఎస్ఎస్ కేశవ నగర్ శాఖ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన వక్తగా ఆయన పాల్గొని మాట్లాడారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, వివిధ రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె రామదొరైరెడ్డి, ముత్యాల బాలయ్య, గుండేటి దిలీప్, సారంగ పాణి, కందుల నరహరి, దావా రాజిరెడ్డి, ముదాం సత్తయ్య, మూకిరి రాజు, ఆకుల శశికుమార్, కుమార్ గౌడ్, మారేపల్లి శ్రీనివాస్, గంధం శంకర్, లింగం నాయక్, నాగేందర్, అనిల్ కుమార్, దూడపాక కుమార్ తదితరులున్నారు.

## కలెక్టర్‌ను కలిసిన నూతన గ్రూప్ 1 ఉద్యోగి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ కోయ శ్రీ హర్షను ఇటీవల నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి బనావత్ వనజ మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన బి. వనజకు 504.5 మార్కులు, 38వ ర్యాంక్ రావడంతో డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపిక చేయబడి పెద్దపల్లి జిల్లాకు శిక్షణ కోసం కేటాయించడం జరిగింది. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత సోమవారం కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌గా విధులలో చేరారు.

## సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవ పోస్టర్‌ను పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష చేతుల మీదుగా కలెక్టరేట్‌లో సమాచార హక్కు చట్ట సాధన కమిటీ రాష్ట్ర కార్యదర్శి కండె సాగర్ ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. అక్టోబర్‌లో సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్ట సాధన కమిటీ జిల్లా ఇన్‌ఛార్జి గుండబోయిన స్వామి, సభ్యులు గంగారాం, కుమార్ తదితరులున్నారు.



## నిత్యవసర సరుకుల అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:



పెరాలసిస్ వ్యాధితో బాధ పడుతున్న గోదావరిఖని విఠల్‌నగర్‌కు చెందిన నిరుపేద కుడవ పోషంకు భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నసీమ దాతలు మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ బాపన్న ఆర్థిక సహకారంతో నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, ఎయిర్ బెడ్‌ను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రజియా, బాబు మియా, కుంట సది, మునక్కా, సంఘ సేవకులు బొల్లం మధు బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో సోమవారం ఘనంగా సద్దుల బతుకమ్మ నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు ఆయా గ్రామాల ముఖ్య కూడలిలో బతుకమ్మలు ఉంచి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ కోలాటాలతో ఉయ్యాల పాటలతో ఆడారు ఈ సందర్భంగా స్త్రీలు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి ఆ గౌరమ్మను పూజిస్తారు ముఖ్య కూడలిలో విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.



# పెద్దపల్లి వార్త

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం దుర్గాదేవి అమ్మవారు సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఎన్టీపీసీ కృష్ణ నగర్‌లో, అదేవిధంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో ఎన్టీపీసీలో ఏర్పాటు చేసిన అమ్మవార్లను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ దర్శించుకున్నారు. రామగుండం ప్రజలను చల్లంగా చూడాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త:





సీఐటీయూ అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పెద్దపల్లి జిల్లా నూతన కమిటీ ఎన్నికయ్యింది. యూనియన్ జిల్లా 4వ మహాసభలు గోదావరిఖనిలోని శ్రామిక భవన్ సిఐటీయూ కార్యాలయంలో జరిగాయి. ముఖ్య అతిథిగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రామ్మోహన్ పాల్గొన్నారు. మహాసభల అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా తుంగపిండి మల్లేష్, వేల్పుల కుమారస్వామి, కోశాధికారిగా గుండు కనుకయ్య, ఉపాధ్యక్షులుగా గొరక్కగారి శ్రీనివాస్, నరిగొమ్ముల మధు, మురుకుంట్ల భారతి, కె.సదానందం, మంథని సమ్మయ్య, సహాయ కార్యదర్శులు సీపెల్లి రవీందర్, రాసపెల్లి పరమేష్, విజయలక్ష్మీ, బెక్కెం స్వామి, కొమురయ్య, కమిటీ సభ్యులుగా మహేందర్, మేకల శేకర్, బంగారి మోహన్, వై.సత్యనారాయణ, పోచం, అశోక్, రాజయ్య, అంజయ్య, హరీష్, జక్కుల రాజయ్య, కాసగాని అశోక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## తల్లిదండ్రుల కలలను సాకారం చేసినప్పుడే సంతృప్తి కలుగుతుంది

-అమరగాని ప్రదీప్ కుమార్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రానికి చెందిన దేవసాని వెంకటేష్ ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ 2 ఫలితాల్లో ఉద్యోగం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థి యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ సోమవారం దేవసాని వెంకటేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించి,మెమెంటోతో సత్కరించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని గ్రూప్ 2 సాధించడం స్పూర్తిదాయకమని విద్యార్థులు యువత వెంకటేష్ నుండి ప్రేరణ పొందాలన్నారు.కష్టపడి ప్రణాళిక బద్దంగా చదివితే ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి యువత నాయకులు వేముల వెంకటేష్,కోడూరి రాజశేఖర్,అందె శ్రీరాజ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు

# విమానాశ్రయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు ఘన స్వాగతం

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం బతుకమ్మ సంబరాలలో భాగంగా ఆస్ట్రేలియాలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొని తెలంగాణకు తిరిగి రావడంతో శంషాబాద్ విమానాశ్రయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు తెలంగాణలో బతుకమ్మ పండుగకు ఎంతో విశిష్టత ఉన్న సంగతి మనకు తెలిసిందే ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియాలో కూడా బతుకమ్మ సంబరాలను జరుపుకోవాలని ప్రవాసీలు ఆహ్వానం మేరకు చొప్పదండిశాసనసభ్యులు మేడిపల్లిసత్యం పాల్గొని తెలంగాణ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పారు ఈ సందర్భంగా చొప్పదండి మండలంలోని పలువురు నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ చొప్పదండిపట్టణ శాఖ అధ్యక్షులు నిజణపురం చందు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు మునిగాల విజయలక్ష్మి చందు గౌడ్



మాజీ ఎంపీపీ గుర్రం భూమిరెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగల రాజేందర్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పురం రాజేశం మాజీ సర్పంచ్ మునిగాల సుధీష్ణ సుధాకర్ గౌడ్, సత్తు శ్రీనివాస్ తోడేటి విద్యాసాగర్ మచ్చ రమేష్ తదితరులు పాల్గొన్నారు




# ఉపాధ్యాయుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలో ఈనెల 25న నిర్వహించిన ఎలక్షన్ ట్రైనింగ్ లో పాల్గొని అస్వస్థకు గురైన పెగడపల్లి మండలం నామాపూర్ జెడ్పీ హైస్కూల్లో తెలుగు స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఐలయ్య (38) జగిత్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందడం బాధాకరమని జ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, జోనపల్లి ప్రసాద్ రావు అన్నారు, విధి నిర్వహణలో శిక్షణకు హాజరై అకస్మాత్తుగా అస్వస్థకు గురై మరణించడం పట్ల వారు సానుభూతి తెలిపారు, మరణించిన ఉపాధ్యాయుడు ఐలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు,

# రాంలీల ఉత్సవ కరపత్రం ఆవిష్కరణ

చొప్పదండి ప్రభాతవార్త,



విజయదశమ సందర్భంగా చొప్పదండి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అక్టోబర్ 2న రామ్ లీలా నిర్వహించేందుకై సన్నాహక సమావేశం నిర్వహించి, అనంతరం కరపత్రం ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా రాంలీలా ఉత్సవ సమితి కన్వీనర్ కటుకం మహేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు వడ్లూరి ఆంజనేయ రాజు ముఖ్య అతిథులుగా ప్రముఖ సంగీత దర్శకులు హనుమాన్, మిరాయి సినిమాల ఫేమ్ గౌర హరిగారు, రామబాణం సంధించడానికై సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డివిచ్చేస్తున్నట్లు అదే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో ఈ కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, కోకన్వీనర్లు మోలుమూరి రమేష్, బత్తిని ప్రశాంత్, గుండేటి శివశంకర్, మంచికట్ల మల్లేష్, చిలుకునూరి మహేష్ నాయకులు గుర్రం ఇంద్రసేనా రెడ్డి, ఇప్పనపెల్లి సాంబయ్య, మోగిలి మహేష్, సారయ్య, కిట్టు గౌడ్, చెట్ల రాంకిషన్, కొక్కుల కనకయ్య, గుర్రం ఆనంద రెడ్డి, రవీందర్ రెడ్డి, ఉడుత శంకరయ్య, వడ్లూరి సుధాకర్, సంగ నరేష్, దండే రవీందర్, మహేష్, అనుమండ్ల సత్యం, చల్ల అనూష్, పొన్నాల తిరుపతి, గుండేటి వెంకటరమణ, జిట్ట కుమార్, గుర్రం సమర్, అనుకారి సాయికృష్ణ, తాడూరి రామకృష్ణ శివ కృష్ణ, అర్థవెల్లి శ్రీనివాస్, జాగిరి రాజేందర్, సిరిపురం శ్రీనివాస్, అజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో సినీ ప్రముఖుల పూజలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ లోనిసీతా రామాంజనేయ ఆలయానికి దర్శనానికి వచ్చిన కృష్ణమ్మ కలిపింది ఇద్దరినీ... హనుమాన్... మిరాయి... చిత్రాలకు మ్యూజిక్ డైరెక్టర్ గా పనిచేసిన ఖిగౌరవ హరిఖి , దళారి చిత్రానికి దర్శకత్వం వహించిన కాచిడి గోపాల్ రెడ్డి లకు ఆలయ కమిటీ సభ్యులు సాధారంగా ఆహ్వానం పలికారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కూర్మాచలం రత్నాకర్ఆలయ చైర్మన్ ముప్కె వెంకటరెడ్డి, సభ్యులు రఘుపతి రెడ్డి, బీసవేణి రాజశేఖర్ గౌడ్, రామడుగు విజయ్ కుమార్, వేధిర సత్యం, మండల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# లో వోల్టేజి సమస్యను తీర్చిన విద్యుత్ ఏ ఈ

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలంలోని రామన్నపేట గ్రామంలో ఎన్నో రోజులుగా తాము లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు గ్రామస్తులు రామన్నపేట విద్యుత్ ఏఈ ఆకునూరి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా, స్పందించిన ఏ ఈ సోమవారం గ్రామంలో కొత్తగా 25 కే.వి సింగల్ ఫేస్ విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ను ఏర్పాటు చేశారు, లో వోల్టేజ్ సమస్యపై వెంటనే స్పందించి అదనపు ట్రాన్స్ఫర్మర్ను అమర్చి సమస్యను తీర్చిన ఏ ఈ శ్రీనివాస్ ని ఈ సందర్భంగా గ్రామస్తులు అభినందించారు,

# వెళ్లి రావమ్మా.. మళ్లీ రావమ్మా... బతుకమ్మ తల్లి...

## కోరుట్లలో ఘనంగా పూల జాత బతుకమ్మ నిమజ్జన వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :** అశ్వయిజ శుద్ధ పాడ్యమి రోజు ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు సోమవారంతో ముగిశాయి. తెలంగాణ ఆత్మగౌరగానికి ప్రతీకగా, తెలంగాణ సంస్కృతికి చిహ్నంగా జరుపుకునే పండుగ బతుకమ్మ. ప్రతి పండుగకు పూలతో అలంకరించి ఉత్సహాలు జరుపుకుంటే.. కేవలం బతుకమ్మకు పూలనే అమ్మవారిగా కొలిచి వేడుకలు జరుపుకుంటారు. పట్టణంలోని పలు రకాల పూలతో గోపురం ఆకారాల్లో బతుకమ్మలను తయారు చేసి ప్రకృతిని పూజించడమే బతుకమ్మ పండుగ భావించిన మహిళలు, యువతులు సద్దుల బతుకమ్మతో వెళ్లి రావమ్మా మళ్లీ రావమ్మా అంటూ కోరుట్ల వినాయక సాగర్ లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు బతుకమ్మలను కూడళ్ల వద్దకు తీసుకువచ్చి రామ రామ ఉయ్యాలో... రామనే శ్రీరామ ఉయ్యాలో... అంటూ పాటలు పాడుకుంటూ ఉల్లాసంగా గడిపారు. మహిళలంతా సామూహికంగా బతుకమ్మలను తలపై ఎత్తుకొని వినాయ సాగర్ వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ పిల్లాపాపలు, కుటుంబాలు, సల్లంగా చూడు తల్లి అంటూ మల్లేడు తిరిగి రావమ్మా అంటూ నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు.







**మేడిపల్లి భీమారంలో..** తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ ఊరూరా సందడి తెచ్చింది. పండుగ సంబురాన్ని అంబరాన్నంటేలా చేసింది. సప్తవర్ణాలు పులుముకున్న తీరొక్క పూలను సేకరించిన మహిళలు.. ఆకర్షణీయంగా రంగులద్దడంతో మరింత శోభను సంతరించుకున్నది. సద్దుల బతుకమ్మ పండుగకు పుట్టింటికి చేరిన ఆడబిడ్డలు రంగుల పూలను వరుసగా పేర్చి గౌరమ్మను ప్రతిష్ఠించి మదినిండా తలుస్తూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మకు పూజలు చేశారు. బతుకమ్మలను తలపై పెట్టుకొనీ చెరువుల వద్దకు పయనమయ్యారు.బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.., చిత్తూ చిత్తూల బొమ్మ.. అంటూ మహిళలు, యువతులు పాటలు పాడుతూ సందడి చేశారు. మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలోని మహిళలు డీజే చప్పుడుల వల్ల అనర్థాలు చోటు చేసుకుంటున్నా తరుణంలో దానికి దూరంగా ఉండాలని ఉద్దేశంతో మహిళలు పాటలు పాడుతూ బతుమ్మలను గంగమ్మ ఒడికి చేర్చి వెళ్లి రావమ్మా అంటూ వీడ్కోలు పలికారు. భీమారం మండలంలోని గోవిందారం గ్రామంలో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతిబింబించేలా, పూల పండుగ బతుకమ్మ సంబరాలతో శోభాయమానంగా వెలిగి పోయింది. పల్లెవాసులంతా కలిసికట్టుగా, తొమ్మిది రోజుల పాటు ఈ వేడుకను భక్తిశ్రద్ధలతో, ఉల్లాసంగా జరుపుకున్నారు. మహిళలంతా ఉదయం నుండే ఉత్సాహంగా తీరొక్క పూలను సేకరించి, అత్యంత రమణీయంగా బతుకమ్మలను పేర్చారు. ఒక్కొక్క బతుకమ్మ గౌరమ్మ ప్రతిరూపంగా కనువిందు చేసింది.యువతులు, మహిళలు కొత్త పట్టుచీరలు, లంగా ఓణీలు ధరించి, రంగురంగుల దుస్తుల్లో అలంకరించుకుని, పండుగ వాతావరణాన్ని మరింత పెంచారు.గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద లేదా ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజు సాయంత్రం బతుకమ్మలను మధ్యలో ఉంచి, చుట్టూ వలయాకారంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడారు. ఖిఉయ్యాలఖి, ఖిచందమామఖి అంటూ పాడుతూ, కోలాటం వేస్తూ సందడి చేశారు. ఈ ఆటపాటల్లో తరాలుగా వస్తున్న అచ్చమైన పల్లె సంప్రదాయం, సాంస్కృతిక వైభవం ఉట్టిపడింది.ప్రతిరోజు బతుకమ్మకు ప్రత్యేకమైన నైవేద్యాలను (అట్లు, సత్తుపిండి, పాలు, తదితరాలు) సమర్పించి, ముత్తయిదువులకు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

వేములవాడ వార్త

# సంస్కృతికి సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ

### బండపల్లి బతుకమ్మ వేడుకల్లో అదనపు జూనియర్ సివిల్ జడ్జి గద్దం వందన

చందుర్తి సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త):

సంస్కృతికి ప్రతీక బతుకమ్మ అని కృష్ణాజిల్లా నందిగామ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గద్దం వందన అన్నారు. సోమవారం సాయంత్రం చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు, జడ్జి వందనతో కలిసి రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కోలాటలు ఆడారు. ఈ సందర్భంగా ఆమె జడ్జి వందన మాట్లాడుతూ దేవుళ్లను పూలతో పూజిస్తాము, కానీ పూలనే దేవుళ్ళుగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలోనే ఉందని, తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు



తెలిపారు. అనంతరం బతుకమ్మలను ఊర చెరువు మత్తడి నీటిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కట్కం మల్లేశం, న్యాత దాసు, మాజీ ఎంపీటీసీ ముస్కు పద్మ, వేములవాడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గద్దం సత్యనారాయణ రెడ్డి, నాయకులు కట్కం చంద్రయ్య, తిరుపతి రెడ్డి, గంప ప్రసాద్, గంగామ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీని నెరవేర్చిన మంత్రి

ప్రభాతవార్త, పెగడపల్లి:

మండలంలోని రాముల పల్లె గ్రామానికి ఇచ్చిన హామీని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నెరవేర్చారు. గత కొద్ది రోజుల క్రితం రాములపల్లి గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు బతుకమ్మ ఘాట్ వరకు వీధి దీపాలు లేక ఇబ్బంది పడుతున్నామని మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చి, బతుకమ్మ పండుగ సందర్భంగా రూ.2.70 లక్షల నిధులతో సోమవారం పనులు ప్రారంభించి వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ఇచ్చిన హామీ నెరవేర్చిన మంత్రి లక్ష్మణ్ కుమార్ కు రాములపల్లి రైతులు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ అమిరిశెట్టి లక్ష్మీనారాయణ, వెంగళాయిపేట తాజా మాజీ ఎంపిటిసి కదారి



సుప్రియ తిరుపతి, నాయకులు కట్ల సత్తయ్య, పుల్కం జలపతి , కట్ల శ్రీనివాస్, కట్ల చంద్రయ్య, నీరటి రాజేందర్, దీకొండ మహేందర్ ,అత్తెన తిరుపతి , నీరటి రాజకుమార్, నీలం రమేష్ ,బుర్ర సంపత్ కుమార్, ఒరుపుల కుమార్, రాచర్ల సుధాకర్, పుల్కం మల్లేశం, అడప మారుతి, సుంకే లచ్చయ్య, బాదినవేణి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఈవో

వేములవాడ, ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన హరితను వేముల వాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి కలెక్టరేట్‌లోని ఛాం బర్‌లో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు ఈవో పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపి, ఆలయం తరుపున శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు వారికి వేద ఆశీర్వ చనం అందజేశారు. కలెక్టర్‌కు ఈఓ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై, ప్రస్తుత పనుల పురోగతిపై ఆరా కలెక్టర్ ఆరా తీశారు.

## వేములవాడలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ నియోజక వర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. నియోజక వర్గ పర్యటనలో ఆయా మండలాల పరిధిలో ప్రజలు పలు సమస్యలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకు రాగా, వెంటనే పరిష్కరించాలని అధికారులను సూచించగా, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశారు. రుద్రంగి మండల కేంద్రంలోని రుద్రంగి 4, హనుమాన్ తండా కిమ్యానాయక్ తండా, మానాల 2, మంగ్లీ తండా, రూపుల తండా 2, వీరుని తండాలలో అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు 1.8కోట్ల నిధులు మంజూరు చేశారు. ఆదేవిధంగా కోనరావుపేట మండల పరిధిలోని కొనరావుపేట 3, నిజామాబాద్, ధర్మారం, వన్ గొల్లపల్లి, మర్తన్నపేట 2, నిమ్మపల్లి 3 గ్రామాల్లో అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు రూ.96లక్షల నిధులు మంజూరు చేశారు. వేములవాడ అర్బన్ మండల పరిధిలోని అనుపురం, ఆరేపల్లి రాజానగర్ (మారుపాక) గ్రామాల్లో అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు రూ.36లక్షల నిధులు మంజూరు చేశారు. వేములవాడ రూరల్ మండల పరిధిలోని లింగంపల్లి, నమిలిగుండుపల్లి, నూకలమర్రి గ్రామాల్లో అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు 36లక్షల నిధులు మంజూరు చేశారు. మేడిపల్లి మండలంలోని ఎస్సీ కాలనీ, భీమారం మండలం పసునూరు గ్రామంలో, కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామంలో 36లక్షలతో 3 అంగన్‌వాడీ కేంద్రాలకు నిధులు మంజూరు చేశారు. వేములవాడ రూరల్ మండలం తుర్కాశినగర్, వటెటమల గ్రామ పంచాయతీల నిర్మాణం కోసం రూ.40లక్షలు, వేములవాడ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామ పంచాయతీ నిర్మాణానికి 20లక్షలు, కొనరావుపేట మండలం శివంగాలపల్లి గ్రామ పంచాయతీ నిర్మాణం కోసం 20లక్షల నిధులు మంజూరు చేశారు. చందుర్తి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం 12లక్షల 50వేలు, కొనరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం 19లక్షల 60వేల నిధులు, కథలాపూర్ మండల కేంద్రంలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాల కోసం 17లక్షల 50వేల నిధులను మంజూరు చేశారు.

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మను రంగురంగు పూలతో పేర్చి, నూతన వస్త్రాలు అలంకరించి ఉత్సాహంతో మహిళలు యువతులు బతుకమ్మ ఆడారు. బతుకమ్మలను ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు.

## చందుర్తి మండలం లో ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు

చందుర్తి సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త):

చందుర్తి మండలం లో సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన వేడుకలు తొమ్మిది రోజులపాటు ఘనంగా జరిగాయి. తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ వేడుకలతో బతుకమ్మ పండగ ముగిసింది. వివిధ రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి గ్రామాలలో ఇంటి ముంగిళ్లలో ప్రధాన వీధులలో పెట్టి మహిళలు బతుకమ్మలు ఆడారు. బతుకమ్మ పండుగ వేడుకలతో గ్రామాల్లో పండుగ శోభ సంతరించుకొంది. మహిళలు నూతన వస్త్రాలు బంగారు ఆభరణాలు ధరించి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. సాయంత్రం నుండి రాత్రి వరకు మహిళలు బతుకమ్మలు ఆడి రాత్రి గ్రామ చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కృష్ణాజిల్లా నందిగామ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గద్దం వందన స్వగ్రామమైన బండపల్లిలో



బతుకమ్మ వేడుకల్లో పాల్గొంది. నర్సింగాపూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ బైరబోని లావణ్య తో పాటు మహిళా మాజీ ప్రజాప్రతినిలు. అధికారులు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మలను నిమజ్జనం చేసిన అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాన్ని ఇచ్చు పుచ్చుకున్నారు. తీపి పదార్థాలను పంపిణీ చేసుకున్నారు,

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

ప్రభాతవార్త కొనరావుపేట:

పునరావుపేట మండలానికి పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయినట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫిరోజ్ పాషా తెలిపారు సోమవారం ఆయన మాట్లాడుతూ కొనరావుపేట మండలంలోని నిజామాబాద్ నిమ్మ పెల్లి కొనరావుపేట గొల్లపల్లి కొలనూరు ధర్మారం గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలకు 96 లక్షల నిధులు మంజూరు అయ్యాయి శివంగలపల్లి గ్రామ భవనానికి 20 లక్షలు ప్రభుత్వ జూనియర్ కళాశాల పరహార గోడకు 19 లక్షల 60 వేల ప్రత్యేక నిధులు మంజూరయ్య అయ్యాయని తెలిపారు ఈ మంజూరుచేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

## కొనరావుపేటలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

ప్రభాతవార్త కొనరావుపేట:



కొనరావుపేట మండలంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు మహిళలు తిరొక్కొ పువ్వులతో బతుకమ్మను అలంకరించి ప్రధాన కూడలి వద్ద బతుకమ్మ ఆటపాటలు పాడి చెరువులలో నిమజ్జనం చేశారు మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు నిర్వహించారు.

## ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు

చందుర్తి సెప్టెంబర్ 29 (ప్రభాతవార్త):

చందుర్తి మండలం లో సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన వేడుకలు తొమ్మిది రోజులపాటు ఘనంగా జరిగాయి. తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ వేడుకలతో బతుకమ్మ పండగ ముగిసింది. వివిధ రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి గ్రామాలలో ఇంటి ముంగిళ్లలో ప్రధాన వీధులలో పెట్టి మహిళలు బతుకమ్మలు ఆడారు. బతుకమ్మ పండుగ వేడుకలతో గ్రామాల్లో పండుగ శోభ సంతరించుకొంది. మహిళలు నూతన వస్త్రాలు బంగారు ఆభరణాలు ధరించి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. సాయంత్రం నుండి రాత్రి వరకు మహిళలు బతుకమ్మలు ఆడి రాత్రి గ్రామ చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కృష్ణాజిల్లా నందిగామ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గద్దం వందన స్వగ్రామమైన బండపల్లిలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొంది. నర్సింగాపూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ బైరబోని లావణ్య తో పాటు మహిళా మాజీ ప్రజాప్రతినిలు. అధికారులు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మలను నిమజ్జనం చేసిన అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాన్ని ఇచ్చుపుచ్చుకున్నారు. తీపి పదార్థాలను పంపిణీ చేసుకున్నారు.

## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న పాట్నా హైకోర్టు జస్టిస్

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని పాట్నా హైకోర్టు న్యాయమూర్తి గున్ను అనుపమ చక్రవర్తి సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానికి వచ్చిన న్యాయమూర్తిని ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం కల్యాణ మండపంలో వేద పండితులు, అర్చకులు వేద మంత్రోచ్ఛరణల మధ్య ఆశీర్వచనాలు అందజేశారు. ప్రధాన ఆలయ పర్యవేక్షకుడు రాజేందర్ స్వామివారి ప్రసాదాన్ని న్యాయమూర్తికి అందజేశారు. ఈ సందర్భంగా వేములవాడ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, సిరిసిల్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.ప్రవీణ్, వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్, ప్రోటోకాల్ జూనియర్ అసిస్టెంట్ సింహాచార్యులు, కోర్టు సిబ్బంది, ఆలయ ఉద్యోగులు తదితరులున్నారు.



# సవాళ్లను ఎదుర్కొంటూ గ్లోబల్ సింగరేణిగా ఎదుగుదాం

సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్

గోదావరిఖని, ప్రభాతవార్త:



సవాళ్లను ఎదుర్కొంటూ గ్లోబల్ సింగరేణిగా ఎదుగుదామని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్ పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల నాయకులకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ సందేశమిచ్చారు. తెలంగాణ ప్రాంతంలో బతుకమ్మ, దసరా పండుగలను అత్యంత శోభాయమానంగా, భక్తిశ్రద్ధలతోపాటు ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకుంటూ ఉంటామని, ఈ ఉత్సాహానికి మరింత శోభను కల్పిస్తూ లాభాల వాటా బోనస్‌ను కూడా పండుగకు ముందే అందరికీ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. సింగరేణి చరిత్రలో అత్యధికంగా 34 శాతం వాటాను రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రకటించగా దాని కింద 819 కోట్ల రూపాయలను సగటున ఒక్కో ఉద్యోగికి రూ.1.95 లక్షల చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమా చేయడం జరిగిందని, ఇది కాక అతి త్వరలోనే దీపావళి బోనస్ ప్రతీ ఒక్కరికీ సగటున రూ.1.03 లక్షలను కూడా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే పండుగ అడ్వాన్స్ కింద 25 వేల రూపాయలను కూడా అందజేశామని, మొత్తం సగటున 3 లక్షల రూపాయల వరకు ఈ పండుగల సందర్భంగా మీకు అందుతున్నాయని పేర్కొన్నారు.

# హిందువుల ఐక్యత కోసమే ఆర్ఎస్ఎస్ దైనందిన శాఖ

మంథని రూరల్ ప్రభాతవార్త:

హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందని ఆర్ఎస్ఎస్ మంథని ఖండ బౌద్ధిక్ ప్రముఖ్ కెక్కర్ల అనిల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ఎస్ఎస్ మంథని గుంజపడుగు ఉపమండలం విలోచవరం గ్రామశాఖ ఆధ్వర్యంలో స్థానిక దుర్గాదేవి మండపంలో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు.హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం విశ్వశాంతికి ఆధారం ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత కుటుంబ జీవన విలువలు



స్వఆధారిత జీవనం పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ఎస్ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మంథని ఖండ కార్యవాహ గర్రెపల్లి వెంకటేశ్వర్లు ఖండ శారీరిక్ ప్రముఖ్ తూండ్ల సంతోష్ ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ క్రీడాకారిణి చికితకు ఎమ్మెల్సీ కొమురయ్య ఆర్థిక సహాయం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కెనడాలో జరిగిన ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ అండర్21 విభాగం ఫైనల్‌లో కొరియాకు చెందిన పార్క్ యెరిన్‌పై విజయం సాధించి, వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచిన పెద్దపల్లి జిల్లాకు చెందిన క్రీడాకారిణి తనిపర్తి చికిత బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచి భారతదేశ ఖ్యాతిని చాటుతూ తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరేసిన చికితను ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అభినందించారు. ఆర్చరీ పోటీల్లో చికిత ప్రదర్శించిన అసాధారణమైన ప్రతిభ, అచంచలమైన విశ్వాసంతో విజయం సాధించి దేశానికి, తెలంగాణకు గర్వకారణంగా నిలిచారని ప్రశంసించారు. చికిత సాధించిన ఈ విజయం మహిళల ఆత్మవిశ్వాసం, కృషి, పట్టుదలకు నిదర్శనమని, ఈ విజయం దేశం గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్సీ కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, చికితకు లక్ష రూపాయలను ఆర్థికసాయంగా అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆడబిడ్డ క్రీడల్లో రాణించడానికి తోడ్పడిన ఆమె తల్లిదండ్రులను కూడా అభినందించిన ఎమ్మెల్సీ, చికిత మహిళలందరికీ రోల్ మోడల్‌గా నిలిచిందని పేర్కొన్నారు.

## ఉద్యోగం పొందిన శివశంకర వరప్రసాద్‌కు సన్మానం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఇటీవలే ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాలలో సింగరేణి ఉద్యోగి ఆర్జీ 3 ఓసిపి 1 ఇపి ఆపరేటర్ తుంగపిండి ఆనంద్ కుమారుడు శివశంకర వరప్రసాద్ అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ మంచిర్యాల జిల్లాలో పోస్టింగ్ పొందాడు. సోమవారం సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ తన ఛాంబర్‌లో శివశంకర వరప్రసాద్‌కు శాలువాతో కప్పి సత్కరించారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలు కష్టపడి చదివి మంచి ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు రవీందర్ రెడ్డి, వీరా రెడ్డి, మల్లేష్, రమేష్ కుమార్, మల్లేశం తదితరులున్నారు.



## అంబరానంటిన సద్దుల బతుకమ్మ వేడుకలు

ఓదెల ,ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను గ్రామ ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు సద్దుల బతుకమ్మ ఆడే స్థలాల ఏర్పాట్లు చేశారు సద్దుల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు తీరక పూలతో ఇంటింటి పూలతో బతుకమ్మలను అలంకరించి, గ్రామ దేవతల వద్ద సమీకరించారు ఆటపాటలు, కోలాటాలతో గ్రామాలు ఉత్సాహభరితంగా మారాయి. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి ఆత్మీయతను ప్రతిబింబించే విశిష్టమైన పండుగ అని స్థానిక మహిళలు కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు అందరూ కలిసి ఈ పండుగను జరుపుకోవడం ద్వారా కుటుంబ బంధాలు మరింత బలపడతాయని తెలిపారు.ఎక్కడైనా దేవుళ్లకు పూలు సమర్పిస్తాం కానీ పువ్వులనే దేవతగా పూజించే ఆచారం మాత్రం తెలంగాణలోనే ఉంది అని మహిళలు గర్వంగా చెపుతుంటారు ఈ పండుగ మహిళల ఐక్యతకు, తెలంగాణ సాంప్రదాయ సంపదకు ప్రతీక అని అన్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ కలసి కట్టుగా బతుకమ్మ ఆడటం ఎంతో ఆనందదాయకమని, ఉత్సాహాన్ని పంచుకోవడం గర్వకారణమని అన్నారు.

## ఓదెలలో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని ఓదెల గ్రామం తో పాటు వివిధ గ్రామాలలో గ్రామ అధికారులు సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పూర్తి చేశారు ఓదెల మండల కేంద్రంలో బస్టాండ్ ఏరియాలో అలాగే తారక రామ కాలనీలో ఏర్పాటుచేసిన సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య, మాజీ ఎంపిటిసి బోడకుంట చిన్నస్వామి పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ వంగ రాయమల్లు రాపల్లి రాజయ్య పిట్టల నర్సింగు తీగల సదానందం గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు

మంథని వార్త

## వైభవంగా శ్రీమహాలక్ష్మి అమ్మవారి శోభాయాత్ర

మంథని ప్రభాతవార్త:



దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంథని శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో గోపాల కలవలు ఉత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పట్టణ పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. ఆలయం వద్ద మందాట ప్రాంతాలతో పాటు శ్రీలక్ష్మీ నారాయణ స్వామి గుడి వద్ద యువతీ, యువకులు ఉత్సాహంగా ఉట్టి కొట్టారు. అమ్మవారి శోభాయాత్రలో భజనల తోపాటు యువతీ, యువకులు భక్తులు భక్తి గీతాలు నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఆలయంలోని అమ్మవారి సన్నిధిలో ఆదివారం రాత్రి ఘనంగా చక్రిభజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వేద పండితులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దళితుల పట్ల వివక్ష చూపితే చర్యలు

పోతారంలో సివిల్ రైట్స్ డే

ముత్తారం, ప్రభాతవార్త:



గ్రామాల్లో ఎవరైనా దళితుల పట్ల వివక్ష చూపితే చర్యలు తప్పవని ముత్తారం ఆర్ఐలు రాజబాబు, నరెన్ సాయి అన్నారు. ముత్తారం మండలంలోని పోతారంలో సివిల్ రైట్స్ డే సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో దళితులను దేవాలయాలకు అనుమతించకపోవడం, రెండు గ్లాసు విధానం పాటించడం, కులం పేరుతో దూషించిన చట్టపరంగా చర్యలు ఉంటాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులున్నారు.

## మంథనిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

మంథని ప్రభాతవార్త:

సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం మంథనిలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోనే గాంధీ చౌక్ లో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు పట్టణంలోని మహిళలను ఆకట్టుకున్నాయి. బతుకమ్మ వేడుకలకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలు గాంధీ చౌక్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో మహిళలు ఘనంగా సద్దుల బతుకమ్మను నిర్వహించారు.అర్ధరాత్రి తర్వాత బతుకమ్మలను పట్టణంలోని తమ్మి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మహిళల ఆటపాటలు అందరిని ఆకట్టుకున్నాయి.



# దసరాకు ఉత్సవ నిర్వహణకు ఏర్పాట్లు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

బతుకమ్మ ,దసరా ఉత్సవ నిర్వహణ ఏర్పాట్ల కోసం మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ ఆవరణలో కుల సంఘాల సమక్షం లో సోమవారం పంచాయతీ కార్యదర్శి సమావేశం ఏర్పాటు చేశారు.దేశ వ్యాప్తంగా అక్టోబర్ రెండవ తేదీన దసరా ఉత్సవాలు నిర్వహణకు ఏర్పాట్లు చేస్తుండగా మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలోని కూడలి వద్ద జమ్మి చెట్టు ఏర్పాటు చేస్తారు.గ్రామ నడి బొడ్డున పూర్వకాలం నుండి ఏర్పాటు చేస్తున్న దసరా ఉత్సవం వద్ద పలు కుల సంఘాల కులవృత్తి దారులు ఐక్యతతో అమ్మవారికి బోనం తీసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గొర్రె పిల్లను బలిచ్చి గ్రామ ప్రజలను చల్లంగా ఉండేలా దీవించాలని కోరుకుంటారు.సోమవారం సద్దుల బతుకమ్మ కు ఏర్పాట్లు పంచాయతీ కార్యదర్శి ఏర్పాట్లు చేశారు ప్రశాంతంగా బతుకమ్మ ఉత్సవాలు ముగిశాయి.గురువారం దసరా నిర్వహిస్తుండగా ఉత్సవ నిర్వహణకు సంబంధించిన ఆర్థిక వనరులు ప్రతి సంవత్సరం గ్రామ సర్పంచ్ పాలకవర్గం సమకూరుస్తుండగా గత



సంవత్సరం సర్పంచ్ ల పదవీకాలం పూర్తవటం సర్పంచ్ లేకపోవటంతో మాజీ సర్పంచ్ నిశాంత్ రెడ్డి ఆర్థిక వనరులు అందించారు.ప్రస్తుతం స్వర్గీయ నల్ల రాజిరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు నల్ల సతీష్ రెడ్డి దసరా ఉత్సవాల ఏర్పాట్లకు ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా గ్రామం లోని కుల సంఘాల సభ్యులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామం లోని వివిధ కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో నేడు సద్దుల బతుకమ్మ వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి పట్నంతోపాటు మండలంలోని కొన్ని గ్రామాలలో మంగళవారం సద్దుల బతుకమ్మ పండగ వేడుకల్ని నిర్వహించనున్నారు. మహిళలు గత వారం రోజుల నుండి ప్రతిరోజు బతుకమ్మ ఆడుతూ, సంబరాలు సంబరాలు జరుపుకుంటుండగా, సద్దుల బతుకమ్మ కోసం ఏర్పాట్లు చేసుకుంటున్నారు.స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకల కోసం గోదావరి వద్ద అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నారు. మహిళలు, పురుషులు తంగేడు పువ్వు సేకరణలో నిమగ్నమయ్యారు.వివిధ రకాల పువ్వులను విక్రయించేందుకు పూల వ్యాపారులు ఏర్పాట్లు చేసుకున్నారు. గత సంవత్సరం కంటే వైభవంగా బతుకమ్మ పండుగ వేడుకల్ని నిర్వహించుకునేందుకు మహిళలు ఉత్సాహం చూపుతున్నారు.

## సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు సోమవారం రోజున సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రంలోని వాసవి మాత ఆలయంలో, శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో, శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయంలో, వెంగలాపూర్ లో శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో, భీమ్ రాజు పల్లె శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో, వెనుగుమట్ల, రంగదామునిపల్లి శ్రీ మార్కండేయ ఆలయంలో అమ్మవారు సరస్వతి మాత అలంకరణలో, శ్రీరాములపల్లి దుర్గామాత ఆలయంలో మహా గౌరీ అలంకరణలో దర్శనమిచ్చారు. నిత్య పూజల అనంతరం అమ్మవారి మంటపం ప్రాంగణంలో పిల్లలకు అక్షరాభ్యాసం చేపించారు. మంచి విద్యను అందించి పిల్లలు ఉన్నత స్థానంలో ఉండేలా ఆశీర్వదించాలని కోరుకున్నారు . ఈ కార్యక్రమాలలో వాసవి మాత ఆలయ కమిటీ చైర్మన్ చాద సత్తయ్య ,శ్రీరాములపల్లి దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు పల్లెర్ల వినయ్ గౌడ్, ఉపాధ్యక్షులు ఏలేటి శివకుమార్, విజయదుర్గ, నవదుర్గ సేవాసమితి సభ్యులు, వెంగలాపూర్ నవదుర్గ సేవ సమితి సభ్యులు, భీమ్రాజ్ పల్లె దుర్గా సేవా సమితి వ్యవస్థాపకులు బొమ్మన కుమార్, వెనుగుమట్ల, రంగదాముని పల్లి మార్కండేయ ఆలయ కమిటీ చైర్మన్లు, సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## గంజాయి పట్టివేత

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర ఫారెస్ట్ చెక్ పోస్టు సమీపంలో ఆదివారం కారులో గంజాయి తగిలిస్తున్న ఇద్దరు వ్యక్తులను బూర్గంపహాడ్ పోలీసులు నమ్మదగిన సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకొని వారి నుండి సుమారు 100 కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారని తెలుస్తోంది. దీనికి సంబంధించి పూర్తిస్థాయి విచారణ చేపడుతున్నారని తెలుస్తోంది.

## స్థానిక పోరుకు రిజర్వేషన్ల ఖరారు

### జెడ్పీటీసీ ఎస్సీ జనరల్ ఎంపీపీ బిసి మహిళ

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గత కొద్దిరోజులుగా ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న రాజకీయ నిరుద్యోగులకు ఎన్నికల నిర్వహణకు సమాయాత్తమవుతున్నట్టు రాష్ట్ర ఎన్నికల అధికారులు ప్రకటించటంతో ఆశావహులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తుండటంతో జనరల్ సీట్లు తగ్గడం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న జనరల్ కేటగిరి చెందిన వారికి నిరాశే ఎదురైంది. రిజర్వేషన్ల వివరాలను ఎన్నికల అధికారులు ప్రకటించారు గొల్లపల్లి మండలంలోని రిజర్వేషన్ల వివరాలు జెడ్పిటిసి ఎస్సీ జనరల్, ఎంపీపీ బీసీ మహిళ, మండలంలో 13 ఎంపిటీసీ స్థానాలకు గాను జనరల్ 4,బీసీ జనరల్ 3,బీసీ మహిళ 3,ఎస్సీ జనరల్ 2,ఎస్సీ మహిళ 1 కేటాయించారు. ఎంపిటిసిల రిజర్వేషన్ల వివరాలు జనరల్ ఆత్మకూర్, భీబిరాజ్ పల్లె, తిరుమలాపూర్ పిడి, చందోలి, బీసీ జనరల్ శ్రీరాముల పల్లె, లోతునూర్, అగ్గిమల్ల, బీసీ మహిళ గొల్లపెల్లి, మల్లన్న పేట, రాఘవపట్నం, ఎస్సీ జనరల్ చిల్వాకోడూర్, రాపల్లె, ఎస్సీ మహిళ వేణుగుమట్ల అలాగే మండలం లో 27 గ్రామపంచాయతీలు ఉండగా 246 వార్డులు ఉన్నాయి సర్పంచ్, వార్డు సభ్యుల కు రిజర్వేషన్లను ఎన్నికల అధికారులు ప్రకటించారు.గ్రామాల వారిగా రిజర్వేషన్ల వివరాలు జనరల్ చందోలి, దమ్మన్నపేట్, గంగాదేవి పల్లె,గుంజపడుగు, లక్ష్మీ పూర్, మల్లన్న పేట, వెంగలపూర్, అగ్గిమల్ల, జనరల్ మహిళ నంది పల్లె, రంగదాముని పల్లె,బీసీ జనరల్ లు, బి బి రాజు పల్లి, చిలువ కోడూర్, శ్రీరాములపల్లి, ఇస్రాజ్ పల్లె, లోతునూర్, శంకర్రావుపేట,బీసీ మహిళ గొల్లపెల్లి, రాఘవపట్నం, రాపల్లె, తిరుమలాపూర్ పిడి, ఆత్మకూర్, ఎస్సీ జనరల్ దట్నూర్, గోవిందు పల్లె, వేణుగుమట్ల, ఎస్సీ మహిళ భీమ్ రాజు పల్లె, బొంకూర్, అబ్బాపూర్ లకు కేటాయించారు. ముందుగా జడ్పిటిసి, ఎంపిటీసీ ఎన్నికల నిర్వహించడానికి అక్టోబర్ 9వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు రాష్ట్ర ఎన్నికల అధికారులు ప్రకటించగా.రెండు విడతలలో ఎంపిటీసీ ఎన్నికలు అక్టోబర్ 23, 27వ తేదీలలో , అక్టోబర్ 31, నవంబర్ 4 ,8 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. నవంబర్ 11న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల ఫలితాలు వెల్లడించనున్నారు

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

ఎండపల్లి ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆలయాలు, ముఖ్య కూడళ్లు, కమ్యూనిటీ భవనాల వద్ద మహిళలు, చిన్నారులు , రంగు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను పెట్టి పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రకృతి పూలనే పూజించే పండుగగా భావించి, కష్టసుఖాలను ప్రజలు పంచుకునే పాటలు పాడుతూ సద్దుల బతుకమ్మ వేడుకలను జరుపుకోవడం జరిగింది. అనంతరం శోభాయాత్రగా వెళ్లి చెరువులు, కాలువల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.



# ధర్మపురి వార్త

## మహా గౌరి రూపంలో అమ్మవారు దర్శనం

ధర్మపురి, ప్రభాతవార్త:

దసరా నవరాత్రోత్సవాల్లో భాగంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ



రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అర్చకులు, వేద పండితులు అమ్మవారికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించగా,అమ్మవారు భక్తులకు మహాగౌరి రూపంలో దర్శనమిచ్చారు.ఉదయం వేళలో అమ్మవారికి మహా సంకల్పం,వృద్ధి కలశ,గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవచనం, హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్,ఆలయ ఈఓ శ్రీనివాస్,దేవస్థానం పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి ఎస్ఐకి భగవద్గీత అందజేత

గొల్లపల్లి, ప్రభాతవార్త :



దసరా పండుగ సందర్భంగా బిజెపి నాయకులు గొల్లపెల్లి ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపి హిందువుల పవిత్ర గ్రంథం భగవద్గీతను అందజేశారు. మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. ప్రతి ఒక్కరు భగవద్గీతను పఠించడం వల్ల సన్మార్గంలో పయనించడానికి తోడ్పడుతుంది అని మంచి ఆలోచన మంచి జీవన విధానం కొత్త కోణంలో చూడడానికి ఉపకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి బరిగల భూమయ్య, జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు ఏలేటి లింగారెడ్డి, నాయకులు బైరం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో అమావాస్యతో ప్రారంభం ప్రారంభమైన బతుకమ్మ పండుగ వేడుకలు తొమ్మిది రోజులపాటు ఘనంగా నిర్వహించి సోమవారం చెరువులో నిమజ్జనం చేయడంతో ముగిసాయి. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బ్రతుకమ్మ వేడుకలను తొమ్మిది రోజులపాటు నిర్వహించిన అనంతరం సోమవారం రోజున మహిళలు తీరొక్క పూలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చి సాంప్రదాయ దుస్తులతో మహిళలంతా ఒక్కచోట చేరి రామ రామ ఉయ్యాలో అని బ్రతుకు చిత్రానికి అద్దం పట్టే పాటలు పాడుతూ వాడవాడలా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. వెళ్లిరా బ్రతకమ్మ పోయిరా అంటూ చెరువులో బ్రతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.మండలంలోని కొన్ని గ్రామాలలో బుధవారం సద్దుల బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిసింది.

# స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

◆ అధికారులు పొరపాట్లకు ఆస్కారం ఇవ్వద్దు

◆ కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి, అధికారులకు ఆదేశించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని ఎన్నికల షెడ్యూల్ వివరాలను ప్రకటించడంతో కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే, ఆర్డీవోలు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీతో పాటు, రెండు విడతల్లో గ్రామపంచాయతీ (సర్పంచ్ వార్డు సభ్యులు) ఎన్నికలు మొత్తం ఐదు విడతల్లో నిర్వహించనున్నాట్లుతెలిపారు. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై నవంబర్ 11 వరకు పూర్తి కానుందని వివరించారు. ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో జిల్లాలో తక్షణం ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. విధులు సమర్థవంతంగా నిర్వహించాలి: ఎన్నికల నిర్వహణలో అధికారుల



పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై అవగాహన తెచ్చుకోవాలన్నారు. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని, అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించిన శిక్షణ సిబ్బందికి ఇచ్చినట్లు తెలిపారు. సమావేశంలో డీఆర్ఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, డీపీఓ జగదీష్, జడ్పీ డిప్యూటీ సీఈవో పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేసుకునే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్న

రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిని అయ్యానని, దాంతో ప్రజలకు సేవ చేసుకునే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆకర్షించి తమ



పార్టీలోకి చేరేవారికి స్వాగతం పలుకుతామని పేర్కొన్నారు. పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని అన్నారు. తన గెలుపు కోసం కార్యకర్తలు ఏ విధంగా కష్టపడ్డారో, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ జెడ్పీటీసీ సర్పంచుల గెలుపు కోసం అదేవిధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

వైద్య ఆరోగ్యశాఖ పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్యశాఖ పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆశా కార్యకర్తల ద్వారా ప్రసవానికి దగ్గరగా ఉన్న గర్భిణీ మహిళలను ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో అధికంగా ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రెగ్నెన్సీ గుర్తింపు నుంచి ప్రసూతి వరకు అన్ని దశలలో ప్రభుత్వ వైద్య సహాయం పొందాలని, ఏఎన్‌సి రిజిస్ట్రేషన్, టీకాలు 100శాతం జరిగేలా చూడాలని అన్నారు. ఆర్‌బిఎస్‌కే బృందాల పనితీరును పర్యవేక్షించాలని, పాఠశాలలను నిరంతరం తనిఖీ చేస్తూ పిల్లల ఆరోగ్య స్థితి గతులను రెగ్యులర్ గా చెక్



చేయాలని, అవసరమైన వారికి వైద్య చికిత్సలు అందజేయాలని అన్నారు. ఎన్‌సిడి స్క్రీనింగ్ ప్రతి హెల్త్ సెంటర్ పరిధిలో పక్కాగా జరగాలని అన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు టీబీ అనుమానితులను గుర్తించి నిర్ధారణ పరీక్షలు చేయాలని అన్నారు. సబ్ సెంటర్ నిర్మాణ మరమ్మత్తు పనులు సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణి శ్రీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. పూల సింగిడి నేలకు దిగిందా అన్నట్టుగా వీధులన్ని బతుకమ్మలతో మురిసిపోయాయి. తీరొక్క పూలతో తీరుగా పేర్చిన బతుకమ్మలన్ని నేలతల్లిని సింగారించాయా అన్నట్టు.. మైమరిపించాయి. రహదారులన్ని కోలాహలంగా మారాయి. ఉయ్యాల పాటలు... గాజుల చేతుల చప్పట్లతో వీధులన్ని మారుమోగాయి. సద్దుల బతుకమ్మ వేడుకలను సోమవారం మండల వ్యాప్తంగా గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. తంగేడు, గునుగు పువ్వుతో పాటు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మను తయారు చేశారు. సద్దుల బతుకమ్మ వేడుకలను కమలాపూర్, గూడూరు గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. గూడూరు గ్రామంలోని శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తంగేడు, గునుగు పువ్వుతో పాటు వివిధ రకాల పూలతో అతి పెద్ద బతుకమ్మను పేర్చి, గౌరమ్మను తయారు చేశారు. బతుకమ్మ ను ట్రాక్టర్ లో చెరువు కట్ట వద్దకి తీసుకువచ్చి బతుకమ్మలను ఒక వరుస క్రమంలో ఒక చోట పెట్టి ఆడపడుచులందరూ చిన్న పెద్ద తేడా లేకుండా వలయాకారంగా తిరుగుతూ బతుకమ్మ ఆడారు. బతుకమ్మ ఆడిన అనంతరం సమీపంలోని చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ వేడుకలలో ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు, గ్రామ మహిళలు, చిన్నారులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారానికి
# నిబంధనల ప్రకారం చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -రెవెన్యూ శాఖపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తులు, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల అర్హత ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , తహశీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఎం హరిత

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా హరిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా సమీకృత కార్యాల యానికి లో అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్‌లో కలెక్టర్ ఎం.హరిత బాధ్య తలు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనం తరం వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, అధికారులు, సిబ్బంది కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఏ.ఓ. రాంరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సద్దులమ్మ బతకమ్మ వేడుకల్లో బహుమతులు

మానకొండూర్, ప్రభాతవార్త:



మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా ఇంటింటా రంగురంగుల పువ్వులతో బతకమ్మలను పేర్చేందుకు మహిళలు పోటీ పడ్డారు. గంగిపల్లి గ్రామమాజీ ఉపసర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో మొదటి, రెండో వ బహుమతులను ఎంపిక చేసి మహిళలకు అందజేశారు. అనంతరం గ్రామ మహిళలకు తాళ్లపల్లి సంపత్ గౌడ్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. వరుసగా ఎనిమిది సంవత్సరాలుగా బతుకమ్మ వేడుకల్లో మహిళకు బహుమతులను సంపత్ గౌడ్ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాశం శాలిని సాగర్, నాయకులు బండరాజు, ములకల దేవదాస్, రావుల పెద్ద రవి, మాజీ ఎంపీటీసీ వలిగంటి సంపత్, రావుల చిన్న రవి, మాశం రామకృష్ణ, బొద్దు నరేష్, ముక్కెర సతీష్, ములకల నిఖిల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు